ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

★★★ Telephone : 4543

ఎండ్రిన్
మరియు DDT, BHC, Copper Fungicide, Endrin, Malathion రకపు స్ప్రాయు నుండి లభించును. స్టాకిస్టులు కావలెను.
: వివరములకు :
RAM MOHAN ENTERPRISES
పిఠాపురం రామమంత్రి. | ఏలూరు రోడ్, విజయవాడ-2. | స్టాల్ నం. 11, కోఠి మైదాన్, హైదరాబాద్

122406

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 8 :: సంచిక 58 | విజయవాడ, ఆగస్టు 28, 1967 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

బీహారు రాజకీయాలలో ముఖ్యమైన సరికొత్త పరిణామం

ఆరోగ్యమంత్రి బి.పి. మండల్ నాయకత్వాన కొత్తపార్టీ ఏర్పాటు

"శోషిత్‌దళ్"తో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు పార్టీ యత్నం

అరాచకాన్ని, అధికధరలను, జాతి విద్రోహ శక్తులను అరికట్టడంలో దళ్ ప్రభుత్వం విఫలమైనట్లు వివరణ

పాట్నా, ఆగస్టు 27— బీహారు ఆరోగ్య శాఖమంత్రి శ్రీ బిందేశ్వరీప్రసాద్ మండల్ అధికారపార్టీ అయిన సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నంలో చాలామంది శాసనసభ్యులను తన వెంట తీసుకొని దళ్‌నుంచి తప్పుకోబోతున్నట్టు ఇక్కడి రాజకీయ వర్గాలలో పెద్ద అలజడిగా ఉంది.

ప్రస్తుతం ఇక్కడ అందుతున్న వార్తలను బట్టి శ్రీ మండల్ నాయకత్వంలో 'శోషిత్ దళ్" అనే ఒక కొత్తపార్టీ నెలకొల్పబడినట్టు తెలుస్తున్నది. శ్రీ జగదేవ్ ప్రసాద్ (ఎం.ఎల్.ఎ.ఎస్. ఎస్. పి) దీనికి కన్వీనర్‌గా వుంటారు.

కాంగ్రెసు పార్టీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ సంయుక్త దళ్‌లోని వివిధ పార్టీలకు చెందిన 25 మంది శాసనసభ్యులు బహుశా నేటి రాత్రికి దళ్ నుంచి బయటకు రావాలనే ప్రతిజ్ఞా పత్రంమీద సంతకం చేయవచ్చునని అన్నారు.

బహుశా శాసనసభ్యులందరూ రాజధానికి చేరుకోగానే ఈ సంఖ్య 35కు పెరగవచ్చునని ఆయన అన్నారు.

"శోషిత్‌దళ్" సహాయంతో రాష్ట్రంలో కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వం స్థాపించబడగల అవకాశాలున్నట్టు కాంగ్రెసు ప్రతినిధి అన్నారు.

ఈ లోపుగా శనివ్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించడానికి కాంగ్రెసు శాసన పక్ష పార్టీ సమావేశం కావచ్చునని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ మండల్‌ను పత్రికా విలేకరులు కలుసుకున్నప్పుడు రేపటి 24 గంటలలో తాను ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తానని, కాదనిగాని ఏమీ చెప్పజాలనని అన్నట్టు తెలుస్తున్నది.

దళ్ నుంచి మండల్ రాజీనామాకు ముఖ్య కారణం తమ పార్టీ అయినకు శాసన మండలిలో స్థానం కల్పించక పోవడమేనని తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితిలో సెప్టెంబర్ నాలుగవ తేదీ ఆదివారం ఆయన మంత్రిగా ఉండడానికి వీలులేదు.

సంయుక్త సోషలిస్టుపార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రదేవ్‌ప్రసాద్ వర్మ పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ మండల్, శ్రీ జగదేవ్‌ప్రసాద్ కాంగ్రెసులో చేరబోతున్నట్టు తెలుస్తున్న తప్పని అన్నారు.

తరువాత ఎస్. ఎస్. పి. రాష్ట్ర కార్యాలయం వార్తా వ్యతిరేక కార్యక్రమాన్ని కొనసాగించుకున్నదనే ఆరోపణపై శ్రీ జగదేవ్ ప్రసాద్‌ను పార్టీనుంచి బహిష్కరించడానికి నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర పార్టీకి రాష్ట్ర శాఖ సిఫారసు చేసింది.

ఇంతలో అసెంబ్లీలో 12 మందితో కూడిన ఒండిపెంటెంటు పక్షాల వర్గానికి చెందిన శ్రీనాథ్‌మల్ దోకాడియా ఒక ప్రకటన చేస్తూ తమ వర్గం మండలిని సమర్థిస్తున్నట్టు వచ్చిన వార్తలను ఖండించారు.

బీహారు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నిర్ణయం

రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించాలని బీహారు శాసనసభ కాంగ్రెసు పార్టీ నిర్ణయించింది.

ఆదివారాత్రి సమావేశమైన కార్యవర్గం కాంగ్రెసు కార్యవర్గం ప్రస్తుత ప్రభుత్వంలో వి ఆరోగ్య మంత్రి, సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు అయిన శ్రీ బిందేశ్వరి ప్రసాద్ మండల్ 32 సభ్యులతో దళ్ నుంచి బయటకు వచ్చి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని చేసిన సూచనను ఆమోదించింది.

ఒకవేళ అనుకున్న విధంగా జరిగితే "శోషిత్‌దళ్" సహాయంతో ఏర్పడే కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వానికి శ్రీ మండల్ నాయకుడుగా కొనసాగే సూచనలు ఉన్నాయి.

బిందేశ్వరీ ప్రసాద్ మండల్

బీహారు ఆరోగ్య మంత్రి శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ సహర్షాజిల్లా మందిగత అసెంబ్లీ ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికయ్యారు. సంయుక్త సోషలిస్టుపార్టీ అధిష్ఠాన వర్గం ఆయన్ను లోకసభలో ఉండవలసిందిగా ఆదేశించింది.

రాష్ట్ర శాసన సభ్యత్వం లేకుండా ఆయన మహామంత్రిగా నేటి రాత్రికి దళ్ మంత్రివర్గంనుంచి ఒకటి రెండు రోజులు కూడా రాజీనామా ఇవ్వబోతున్నట్టు ఆయన చెప్పారు.

మొత్తం 44 మంది ఉన్న లంగోదుమతో రెండువేలకు కొచ్చిన రేషను చేరుతున్నట్టు ఎన్నికలకు వార్త.

సభికులు రాక మంత్రి ప్రసంగం రద్దు

మదురై, ఆగస్టు 27 — కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సైటిమంత్రి కే. ఎస్. గుడిపాడిసా మీ మదురై జిల్లా ఆహారోత్పత్తి పథకాలపై చేసిన తూన్యాయుల సమావేశంలో తన ప్రసంగాన్ని సమావేశానికి చాలా తక్కువ మంది హాజరయినందున కారణంగా రద్దు చేసుకొనవలసి వచ్చింది.

ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రి ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయన తిరిగి కారులోనికి ఎక్కుతూండగా ఆ విర్వాహకులు ఎదురుపడగానే వచ్చి ఒక ప్రమాదం కారణంగా సమావేశాన్ని రద్దు చేసినట్టు తెలియచేశారు.

అయితే, అది ఏమి ప్రమాదమో తెలియజేయ లేదు. విర్వాహకులు కాంగ్రెసు వాదులని తెలుస్తున్నది.

భూ వసతి లేని వ్యవసాయదారులకు ఐదారు భూములను పంచిపెట్టే కార్యక్రమాన్ని త్వరితగతిన చేయడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించినట్లు తిరువేంద్రం వార్త.

పంజాబ్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు

అకాలీదళంతో కలసి కాంగ్రెసు కృషి చేస్తున్నదట

జలంధర్, ఆగస్టు 27— అకాలీదళం కొత్తపార్టీతో పంజాబ్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్ మక్కర్ హోత్రా నిన్న అరోపించారు.

అయన నేడిక్కడ ఎత్తికలవారితో మాట్లాడుతూ, తన దయాదాక్షిణ్యాలపైఆధారపడి వున్న మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు సుముఖంగా వున్నదని అన్నారు.

మిశ్రమ ప్రభుత్వం పక్షమంగా పని చేయలేనిచోటనల్లా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కాంగ్రెసువాదులు కేంద్రాన్ని కోరగలరని ఆయన అన్నారు.

ఇదే పైఖరి అకాలీ వర్గాలలో కూడా కన్పిస్తున్నదని ఆయన అన్నారు.

పంజాబ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ జగజీత్‌సింగ్ ఐక్యపరిచిన వ్యతిరేక కార్యకలాపాలను గురించి ఆయన ప్రస్తావించి, అట్టి తర్కలవలన ఎట్టి హాని రాదని అన్నారు. శ్రీ జగజీత్ కాంగ్రెసు పక్షం పైపు వెళ్ళవచ్చునని, అయితే కాంగ్రెసు నుంచి పెక్కుమంది ఐక్యపరుచుటపైపు రావచ్చునని కూడా ఆయన అన్నారు.

దేశంలో కాంగ్రెసు పలుకుబడి వరదిపోతున్నదని, అసంతృప్తి విచ్ఛిన్నం అవుతున్నదని, తన పరిణామాన్ని ఎవరూ అడ్డగించలేరని ఆయన అన్నారు.

'డి. ఏ. సమస్య పరిష్కారానికి అవకాశాలు మృగ్యం'

సెప్టెంబర్ 11 న ఉద్యోగుల సమ్మె అనివార్యమైనట్టు హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27— అదనపు కరవు భత్యం సమస్య విషయమై ఒక ఒప్పందానికి రావడానికి అవకాశాలు మృగ్యమనీ, ఆర్థిక మంత్రి చేసిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అంగీకారయోగ్యంగా లేకపోవడమే ఇందుకు కారణమని హిందూ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ దేవన్ సేన్ నిన్న ఇక్కడి చెప్పారు.

ఈ సంవత్సరం ఆగస్టునెల వరకు హెచ్చించిన కరవుభత్యాన్ని చెల్లించే విషయమై ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ఆగస్టు నుంచి హెచ్చించినకరవుభత్యం ఎంతశాతం చెల్లించగలరన్న విషయమై స్పష్టమైనసూచన లేకపోవడం వల్లను సెప్టెంబర్ 11వ తేదీన ఉద్యోగులు సమ్మె చేయడం అనివార్యమైనట్టు ఆయన వివరించారు.

గుప్త ధనాన్ని, గుత్తాధిపత్యాన్ని పెద్ద ఎత్తున ప్రభుత్వం విధానం ప్రోత్సహిస్తున్నదని అందువల్ల వచ్చే సంవత్సరం మార్చి నాటికి ధరలనుఅదుపులో వుంచడంలో ప్రభుత్వం విజయం పొందగలదా అన్న విషయమై శ్రీ సేన్ సందేహాన్ని వెలిబుచ్చారు.

ఆ విధమైన ఆర్థికహితమైన ప్రతిపాదన వల్ల, ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య సంఘర్షణలకు దారి తీస్తున్నట్టు శ్రీ సేన్ వివరించారు.

నేపాల్‌లో ఎన్నికల నేరాల విచారణకు న్యాయస్థానం

ఇట్టుంపు, ఆగస్టు 28 — ఎన్నికల నేరాల విచారణకు సుప్రీంకోర్టు జడ్జి న్యాయకత్వంలో నేపాల్ ప్రభుత్వం ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పరచింది.

రాష్ట్రీయ పంచాయతీకు సభ్యులు సభ్యులను ఎన్నుకోవడానికి పట్టభద్రులైన ఓటర్లు నేరాలు అంటూ నిన్న ఓటు చేశారు.

"ప్రశాంతికి నిలయం కొడైకెనాల్"

ప్రధాని అభివర్ణన

కొడైకెనాల్, ఆగస్టు 27— కొడైకెనాల్ ప్రశాంత ప్రాంతమని నేడు తమ కలుసుకొన్న పత్రికా ప్రతినిధులతో ప్రధాని ఇందిరా గాంధి వర్ణించారు. తన ప్రత్యేక తను కోల్పోని విధంగా కొడైకెనాల్‌ను అభివృద్ధి చేయాలని ఆమె అన్నారు.

తనకు ఇక్కడ మకాం చేయడం చాలా ఆనందంగా వుందని ఆమె అన్నారు.

కేంద్ర మాజీ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ప్రధానిని రెండవసారి కలుసుకొన్నారు. ఉభయులు తమిళనాడులో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీనగర్‌లో తిరిగి ఆదివారం ఉదయం లాఠీ ఛార్జి

శ్రీనగర్, ఆగస్టు 27— పి. డి. పి. కార్యకర్తలను ఉల్లంఘించి శ్రీనగర్‌లో సమీకరణకు కాశ్మీరీ పండిట్ సమూహాన్ని చెదర గొట్టడానికి పోలీసులు నేటి ఉదయం లాఠీఛార్జి జరిపి, బాష్పవాయు ప్రయోగం జరిపారు.

యు. పి. లో ఉర్దూకు ద్వితీయ భాషా ప్రతిపత్తి

మంత్రివర్గం ఆమోదిస్తే ప్రభుత్వంనుంచి వైదొలగగలమని జనసంఘం బెదరింపు

అలహాబాద్, ఆగస్టు 27— ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉర్దూ భాషకు రెండవ అధికార భాషా ప్రతిపత్తిని కల్పించే పక్షంలో తమ పార్టీ ప్రభుత్వం నుంచి తప్పుకోగలదని ప్రదేశ్ జనసంఘం కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఎం. ఎం. జోషీ నిన్న ఇక్కడ అన్నారు.

ప్రాథమికంగా ఉర్దూ, హిందీల మధ్య సంఘర్షణ ఏమీలేదని, కాని ప్రస్తుతంజరుగుతున్న ఆందోళన సంకుచిత మత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జరుగుతున్నదని బహుశా మిత్రి దేశ పరిణామక్రమం ఇది దారితీయవచ్చునని డాక్టర్ జోషీ అన్నారు.

రాజ్యాంగంలో అటువంటి గుర్తింపుకు అవకాశం కల్పించ బడలేదని ఆయన అన్నారు. ఉర్దూ అభివృద్ధికి అన్ని విధాల దోహదం చేయవలసిందేనని అంటూ కొన్నిచోట్ల ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలనే కోర్కెలు తలఎత్తగలవని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

చైనా తన హైడ్రోజన్ బాంబును కోల్పోనున్నదా ?

హాంకాంగ్, ఆగస్టు 27— పోలిటెట్ యూనియన్ పరిహద్దులో వున్న చైనీస్ రాష్ట్రానికి చెందిన సైనికాధికారి రక్షణలో లాలూబీ పడి, తనకు హైడ్రోజన్ బాంబు దక్కకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారేమోనని పీకింగ్ తయారీదారులు చెందుతున్నట్టు నిన్న "స్టార్" పత్రిక వెల్లడించింది.

జనరల్ వాంగ్‌ఎన్-మాపో సింకియాంగ్ రాష్ట్రంలో చైనా అణ్వస్త్ర పరీక్షల నిర్వహణ కార్యక్రమానికి అధిపతిగా వున్న డాక్టర్ వాంగ్ సింగ్‌బాన్ రాష్ట్ర రాజధాని ఉరుంబిసుంచి కదిలి వెళ్ళడానికి అనుమతి నిరాకరించినట్టు కూడా ఈ పత్రిక తెలియచేసింది.

చైనాలోని కొన్ని వర్గాల ద్వారా ఈ సమాచారం అందినట్టు ఈ పత్రిక పేర్కొన్నది.

చైనాలో వాయవ్య ప్రాంతంలో గల సింకియాంగ్ రాష్ట్రంనుంచి వేలమైళ్ళ దూరంలో వున్నదే టోలిటెట్ యూనియన్. దానికి పోలిటెట్ యూనియన్‌కు వెయ్యి మైళ్ళకు పైగా పరిహద్దు కలదు. చైనా అణ్వస్త్ర పరీక్షలకు ఇది ప్రధాన స్థావరమని తాజా సమాచారం.

ప్రయివేట్ బ్యాంకులపై ప్రభుత్వం అజమాయిషీ

వాటి బోర్డుల పునర్వ్యవస్థీకరణద్వారా సాధనకు కేంద్రం నిర్ణయించవచ్చునట

బొంబాయి, ఆగస్టు 27— బ్యాంకుల బోర్డులను పునర్నిర్మించడం ద్వారాను, ఇప్పటికంటె ఎక్కువగా వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు వంటి వాటికి ఋణ సౌకర్యం కల్పించడం ద్వారాను బ్యాంకులపై "ప్రభుత్వం అజమాయిషీ"ని వర్తింపచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని బ్యాంకింగ్ వర్గాలవారు భావిస్తున్నారు.

గత సంవత్సరం ఎన్నికలలో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో రూపొందించిన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో దీనిని పేర్కొన్నప్పటి నుంచి బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీ ఎలా సాగుతానే వున్నప్పటికీ ఇటీవలకు అగు విధానాలలో గాని ప్రభుత్వం గైకొనవలసిన ముందు చర్యలను గురించి గాని స్పష్టమైన నిర్ణయాలు చేయలేదు.

ఇప్పటికే రిజర్వు బ్యాంకికి ఇచ్చిన అధికారాల ద్వారా, బ్యాంకులపై ప్రభుత్వం అజమాయిషీ కలదని బ్యాంకుల ప్రతినిధులు ఎప్పట్లకు తెలుస్తున్నది.

బ్యాంకుల ఋణాలు పెద్ద పరిశ్రమలకు ఎక్కువగా మరుతూ, వ్యవసాయరంగానికి చిన్నతరహా పరిశ్రమలకు ఎక్కువ లభ్యం కావడం లేదనే విమర్శ ప్రతిపక్ష రంగంలో గల ఎనిమిది బ్యాంకికి కూడా వర్తిస్తుందని వారు అంటున్నారు.

ఋణ విధానాల పునర్వ్యవస్థీకరణకు సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— జాతీయ బ్యాంకుల ఋణ విధానాలను పునర్వ్యవస్థీకరించాలని, వాటిని రిజర్వు బ్యాంకికి సమర్పించ వలసినదిగా అజమాయిషీ పుండాలని ప్రత్యేకారికారి శ్రీ ఎస్. వి. పరాడికర్ ప్రాథమిక నివేదికలో ఉపప్రధానికి సూచించారు.

పరాడికర్ బ్యాంకింగ్ పరిశ్రమను మొత్తంగాని, లేక కొన్ని నిర్దిష్ట బ్యాంకులను గాని జాతీయం చేయడాన్ని వ్యతిరేకించారు.

పాక్షికంగాగాని, మొత్తంగాని బ్యాంకులను జాతీయం చేయడంవల్ల ఆర్థిక వ్యవస్థ కాదుమారు కాగలదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు

కొన్ని రోజులలో ఆయన తన తుది నివేదికను ఆర్థిక మంత్రికి అందజేస్తారు.

దక్షిణాఫ్రికాలో నీగ్రోయుల సహాయం

జెహూపలెమ్, ఆగస్టు 27— దక్షిణాఫ్రికాలో 117 వేల నీగ్రోయులు పశ్చిమ ఆసియా యుద్ధంలో ఇజ్రాయెల్‌కు మూడు కోట్ల డాలర్ల సహాయం చేశారట.

ఈజిప్షియన్ విమానం కూల్చివేత

ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతంలోకి రాగా మరొక విమానం తరిమివేత

సూయజ్ కాల్వపై శనివారంరాత్రి ఉభయ బలాలమధ్య గంటసేపు కాల్పులు

టెల్‌అవీవ్, ఆగస్టు 27— ఇజ్రాయెల్ అధీనంలోగల సినాయ్ ఎడారి ప్రాంతంలోకి నిన్న రాత్రి చొచ్చుకొనివచ్చిన రెండుఈజిప్షియన్ విమానాలలో ఒకదాన్ని ఇజ్రాయెల్ విమాన విధ్వంసక శతఘ్నులు కూల్చివేసినట్టు ఇక్కడి సైనిక ప్రతినిధి ప్రకటించారు.

రెండు ఈజిప్షియన్ విమానాలు సినాయ్ ఎడారిమీద క్రిందగావుంది ప్రయాణిస్తూ ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతంలోకి చొచ్చుకొని వచ్చాయి.

ఈ రెండింటిలో ఒకదాన్ని కూల్చివేశాడు రెండవదాన్ని ఇజ్రాయెల్ జెట్ విమానాలు సూయజ్ కాల్వమీదకు తరిమికొట్టాయి.

కూలిపోయినది సోవియెట్ యూనియన్‌లో నిర్మితమైన "మిగ్-21" విమానం. పైలట్ మరణించాడు. ఈ సంఘర్షణ వివరాలు ఇంకా తెలియరాలేదు.

కిందటి నెలలో సూయెజ్ కాల్వమీద సంఘర్షణ జరిగిన తర్వాత ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతంలోకి ఈజిప్షియన్లు ప్రవేశించడానికి ప్రయత్నించడం ఇదే ప్రథమం.

ఈజిప్షియన్ విమానం బిర్‌గిఫ్‌గాఫా మీద వుండగా పతనమైనదని ఇజ్రాయెల్ ప్రతినిధి పేర్కొన్నారు.

అది సూయెజ్ కాల్వమంచి సుమారు 40 మైళ్ళు చొచ్చుకుని వచ్చినట్టు ఆయన వివరించారు.

నిన్న రాత్రి సూయెజ్ కాల్వమీద యుద్ధ ప్రమాదాలు జరిగినట్టు ఆయన ప్రకటించారు.

ఇస్మైలియాకు దక్షిణంగా సుమారు అయిదు మైళ్ళలోని ఒక స్థావరం నుంచి ఈజిప్షియన్ సేనలు తూర్పు వైపు గట్టుకు 600 గజాల లోపలి భాగంలోగల ఇజ్రాయెల్ స్థావరాలపై కాల్పులు జరిపినట్టు ఆయన చెప్పారు.

ఇజ్రాయెల్ బలాలు ఎదురు కాల్పులు జరిపాయని, దాదాపు గంటసేపు ఉభయ బలాలు పరస్పరం కాల్పులు జరుపుతున్నాయని, ఇజ్రాయెల్‌కు నష్టాలు కలుగలేదని ఆయన పేర్కొన్నారు.

కడచిన నెలరోజుల లోపల కాల్వమీద చెలరేగిన సాయుధ సంఘర్షణలలో ఇదే మొదటిది

ఇజ్రాయెల్ సైనికులతో సిరియన్‌ల పోరు

ఇజ్రాయెల్ ఆక్రమిత సిరియన్ భూభాగంలో కొనేట వద్దగల పనిపాన మొన్న రాత్రి ఇజ్రాయెల్ సైనికులకు, సాయుధులైన సిరియన్‌లకు మధ్య కొలదిసేపు పోరాటం జరిగినట్టు నిన్న ఇక్కడి ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి చెప్పారు

రష్యన్ నిర్మితమైన జీప్ మెషీన్‌గన్‌తో సైనిక దుస్తులను ధరించి వున్న ఒకసిరియన్ మరణించాడనీ, మరి ఇద్దరిలో ఒకరు గాయపడినట్టు, మరొకరు సిరియన్ భూభాగంలోకి పలాయితులైనట్టు ఆయన చెప్పారు

ఈ సంఘర్షణలో ఒక ఇజ్రాయెలీ సైనికుడు గాయపడినట్టు, ఈ సంఘటన జార్డన్ ఒకటవ తేదినాటి యుద్ధ విరమణ శ్రేణి 500 గజాలలోపలి భాగంలో జరిగినట్టు, రెండు రష్యన్ నిర్మితమయిన ఆటోమాటిక్ ఆయుధాలను, కొంత ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసికున్నట్టు ఆయన తెలియజేశారు.

అరబ్ శిఖరాగ్ర సభ

ఖర్టూమ్, ఆగస్టు 27— సూడాన్ ప్రధాని మహమ్మద్ అహ్మద్ మహగూబ్ నిన్న మాట్లాడుతూ, అరబ్‌రాష్ట్రాలనుంచి ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకై పోరాడుతున్నప్పుడు అరబ్ రాష్ట్రాలు సమైక్యంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అరబ్ రాష్ట్రాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మహగూబ్ ఈ అభ్యర్థన చేశారు.

నిన్న మంగళవారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న అరబ్ శిఖరాగ్ర సభకు అతిథుల మధ్యనుండి రూపొందించిన నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటైనది.

ఇజ్రాయెల్‌తో జూన్‌లో యుద్ధం జరిగిన తర్వాత కిందటిలోలో పరిమితమైన అరబ్ శిఖరాగ్రసభ జరిగింది దానిలో ఈజిప్టు, అల్జీరియా, సిరియా, ఇరాక్, సూడాన్‌లు పాల్గొన్నాయి. కాని సంప్రదాయసిద్ధమైన అరబ్ రాజకీయ ప్రతినిధులు ఆ సభకు హాజరు కాలేదు.

అందుచేత ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా అవలంబించవలసిన సమైక్యవిధానాన్ని గురించి

(మిగతా 4 వ పేజీలో)

యు. పి. లో వరదల బీభత్సం

1500 గ్రామాలు జలమయం

లక్నో, ఆగస్టు 27 — గంగా, యమున, గండక్, ఘగ్రా, వాటి ఉపనదులకు వచ్చిన వరదల కారణంగా ఉత్తర ప్రదేశ్‌లో 1500 కు పైగా గ్రామాలకు నష్టం వాటిల్లింది.

గంగానది వరదవల్ల బల్లియా జిల్లాలో మూడు వందలకు పైగా గ్రామాలు దెబ్బతిన్నట్టు వార్తలు వచ్చాయి.

ఈ గ్రామాలలో మొత్తం మీద 28 వేల మందికి పైగా నిర్వాసితులైనారు.

యమునకు వరద

న్యూఢిల్లీ, ఆగస్టు 27— యమునా నది ఢిల్లీలో ని నజఫ్‌గర్ పరిసరాలు నిన్న ప్రమాద స్థాయిని మించి పొంగినందున 33 గ్రామాలు జలమయి మయ్యాయి.

ఈ వరద వీటివల్ల దాదాపు 52,000 ఎకరాల భూమి జలమయి మయ్యింది. ఈ భూమిలో సగం భాగం పైరులతో నిండి వున్నది

శవపేటికలు పర్యాలను అరికట్టడానికి పట్టణసమాంతరంగా తవ్వినట్ట పర్యాలను గైడ్ జాలకు కేంద్ర మితవాద కమ్యూనిస్టుపార్టీ కోరిన తీర్మానం వార్త

సోమవారం ఉదయం వరకు శ్రీనగర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

శ్రీనగర్, ఆగస్టు 27— శ్రీనగర్‌లో రేపుఉదయంవరకు కర్ఫ్యూ పొడిగించారు అయితే ఇక్కడ పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

నిన్న సాయంత్రం విధించిన ఈ కర్ఫ్యూను కేవలం ముందు జాగ్రత్తచర్యగా మాత్రమే పొడిగించినట్టు ఆయన తెలియజేశారు.

జమ్మూ నగరంలో పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నట్టు కూడా ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ప్రముఖుల సమావేశం

అన్ని మతాలకు చెందిన 80 మందికి పైగా ప్రముఖులు నిన్న సమావేశమై ఎట్టి పరిస్థితిలోను మత సామరస్యసాధనకు కృషి చేయాలని నిర్ణయించారు

ఈ సమావేశం కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ అధ్యక్షతన ఆయన అధికార నివాసంలో జరిగింది

ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు సమావేశం జరపాలని నేడు నిర్ణయించారు.

1967 ఆగస్టు 28 సోమవారం
శ్రీ నవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ అష్టమి
అష్టమి: రా॥ 8.38 కృత్తిక: ఉ॥ 7.33
వర్జ్యం: రా॥ 12.46 నుంచి 2.28 వరకు

• • •

1967 ఆగస్టు 29 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ నవమి
నవమి రా॥ 9.31 రోహిణి: ఉ॥ 9.21
వర్జ్యం: సా॥ 3.16 నుంచి 4.57 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మెక్నమారా ఒప్పుకోలు

ఊబిలో దిగనే కూడదు దిగిన తర్వాత, బయట పడాలని చేసే ప్రతి ప్రయత్నం మరింత క్రిందికి లాగివేస్తూ వుంటుంది.

ప్రస్తుతం అమెరికా పరిస్థితి ఊబిలో దిగిన వ్యక్తిని పోలినదే. వియత్నాం ఊబి అని తెలిసో తెలియకో అడుగు వేసింది. వెంటనే అది ఊబి అని మరి సందేహానికి తావులేని విధంగా తెలిసివచ్చింది అప్పటి నుంచి బయట పడాలని అమెరికా చేస్తున్న ప్రతి ప్రయత్నం యుద్ధాన్ని మరింతగా విస్తరిస్తూ పోతున్నది.

ఉత్తర వియత్నాంపై విమానాలతో దాడి చేసినా, బాంబులు కురిపించినా ప్రయోజనమేమీ లేదని అమెరికా రక్షణ మంత్రి మెక్నమారా మొన్న స్వయంగా అంగీకరించారు. ఉత్తర వియత్నాంను ఎంతగా ధ్వంసం చేసినా దాన్ని శాంతి చర్చలకు ఒప్పించడం సాధ్యంకాదని నిర్మొగమాటంగా ఒప్పుకున్నారు.

ఈ సంగతిని ఒప్పుకొనడానికి అమెరికా రక్షణ మంత్రికి ఇంతకాలం ఎందుకు పట్టవలెనో తెలియడం లేదు ఉత్తర వియత్నాంపై విమానాల దాడిని అమెరికా ప్రారంభించి రెండున్న రేళ్లు దాటింది. దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు గెరిల్లాలకు ఉత్తర వియత్నాం ప్రభుత్వం సైనిక సహాయం చేస్తున్నదని, దాన్ని అరికట్టడానికి ఉత్తర వియత్నాం సైనిక లక్ష్యాలను ధ్వంసంచేసి శాంతి చర్చలకు ఒప్పించడమే తమ ఆశయమని అమెరికా తమ విమానాల దాడులకు చెబుతున్న కారణం. కడచిన రెండున్న రేళ్లలో అమెరికా ఉత్తర వియత్నాంలోని సుమారు మూడువందల లక్ష్యాలను ధ్వంసం చేసిందట. అయినప్పటికి హానోయ్ ప్రభుత్వం శాంతిమాటనైనా తలపెడుతున్నట్టు లేదు. తమ దేశాన్ని అమెరికా నుంచి రక్షించుకొనడానికే అది కృతనిశ్చయంతో వుంది.

ఈ విషయం ఇంతగా విదితమైనప్పటికి, తమ ఆశయం నెరవేరేది కాదని సాక్షాత్తు రక్షణ మంత్రి స్థాయిలో అంగీకరిస్తున్నప్పటికి అమెరికా వియత్నాంలో యుద్ధాన్ని ఎందుకు కొనసాగిస్తున్నట్టు? ఓటమిని అంగీకరించడానికి ఇష్టం లేకనా? ప్రతిష్ఠ అడ్డువస్తున్నదా? సైనికంగా తమ ఆశయం సిద్ధించబోదని తెలిసినప్పుడు ఇతర మార్గాలను అన్వేషించడం దాని కర్తవ్యం కాదా? కేవలం స్వీయ ప్రతిష్ఠ కోసం ఒక దేశాన్ని నిర్మూలం చేయడం ప్రజాస్వామ్య పరిరక్షణ కాగలదా?

పాల్ మూనీ

1930-1940 మధ్యకాలం టాకీలకు స్వర్ణయుగంగా పేరుపొందింది. ఆ స్వర్ణయుగ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక పేరు పాల్ మూనీ. అతడు మొన్న తన 71వ ఏట మరణించడం చలన చిత్రాభిమానులకు ఒక విషాదవార్త.

క్యారెక్టర్ యాక్టర్‌గా— విలక్షణమైన వ్యక్తిత్వాలు కల పాత్రలను ధరించే నటుడుగా- పాల్ మూనీ ప్రపంచ ప్రఖ్యాతి ఆర్జించాడు. అతడు ఎక్కువగా విఖ్యాత చారిత్రక పాత్రలను ధరించేవాడు. 1936లో ఫ్రెంచి కాథ్రవేత లూయీపాస్టర్ జీవితగాథా చిత్రంలో నటనకు అతడు అకాడమీ బహుమతిని, అపార కీర్తిని తెచ్చుకున్నాడు.

ఆ తర్వాత పెర్ల్‌బక్ నవల ఆధారంగా తీసిన "గుడ్ ఎర్త్", చిత్రంలోను, ఫ్రెంచి రచయిత "ఎమిల్‌జోలా", మెక్సికన్ దేశ నాయకుడు "వారెజ్" జీవిత చిత్రాలలోను నటించి మరింతగా తన ప్రతిభను ప్రదర్శించాడు. వాల ఏళ్ళుగా మరుగునపడి వున్నా, చలనచిత్ర చరిత్రలో పాల్ మూనీ పేరు చిరస్మరణీయంగా వుండిపోతుంది.

పాడి పంటలు

నాటుపొగాకు రైతులు ఎదుర్కొంటున్న చిక్కులు

గుంటూరు జిల్లా, దాని పరిసరాలలో ఈ సంవత్సరం అమ్ముడుకాకుండా పేరుకొనిపోయిన నాటుపొగాకు విల్వలవల్ల ఆర్థికపరంగా రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడవలసినదిగా ప్రభుత్వం ఆంధ్రజ్యోతి'లో అందుకు సంబంధించిన అనేక వివరాలతో ఆ దోరన ప్రారంభమయినది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యులు నాటుపొగాకు పిడుదలకు సంబంధించిన స్వల్ప వ్యవధి ప్రశ్నలు, కాలింగ్ అటెన్షన్ తీర్మానాలు ప్రవేశపెట్టడం దానిపై సమాధానాలను విస్తృతంగా ప్రముఖ పత్రికలతో 'ఆంధ్రజ్యోతి" ఎలుగెత్తడం ప్రకటించడం జరిగింది.

మొత్తంపై రాష్ట్ర ప్రభుత్వమేమి, కేంద్రప్రభుత్వమేమి నాటుపొగాకు రైతుల దయనీయ స్థితి విగమించి తక్షణం తగుదర్యాప్తు గైకొనవలసిన పరిస్థితి ఏర్పడినది. గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదారుల సంఘం సమన్వయ సాహచర్యంగా పనులీకరిస్తూ ప్రకటనలు చేసి, మెమొరాండాలు ఇచ్చి రాయబారాలు నడిపి, ప్రభుత్వం దృష్టికి విషయాన్ని చేర్చేటట్టు చేయడం జరిగినది.

హైదరాబాద్ సదస్సు

జూలై 29వ తేదీన హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు కంపెనీల సంస్థ అధ్యక్షుడు నరసింహరావు, కేంద్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ, వాణిజ్య అర్థిక శాఖాధికారులు, పొగాకువ్యాపారులు సిగరెట్ ఉత్పత్తిదారుల ప్రతినిధుల సదస్సు జరగడం. రెండురోజుల పాటు చర్చలు సాగించి, నాటుపొగాకు పిడుదలకు అనేక సూచనలు, సలహాలు చేయడం గమనార్హం.

ఈ సూచనలలో ప్రధానమైనది నాటుపొగాకును వెంటనే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కనీస ధరలు రైతులకు ముట్టచెప్పి కొనుగోలు చేయించవలెననే.

పొగాకు సమస్య ఎంత ప్రధానమైనదో అంత ప్రముఖమైనది, మరింత క్లిష్టమైనది కూడా. వందల కోట్లకొద్దీ విదేశ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెట్టి భారత ఆర్థిక వ్యవస్థకు పుష్టిని చేకూర్చుతుంది 50 కోట్లవరకు సెంట్రల్ ఎక్సయిజ్ పన్నుల రూపంలో, రాష్ట్ర అమ్మకం పన్నురూపంలో ప్రభుత్వం ఖజానాకు ఆదాయం సమకూర్చి పెడుతున్నది. ఇంతటి ప్రముఖమైన వాణిజ్య పంట పొగాకు ఉత్పత్తి విక్రయాలలో తరుచుగా వస్తున్న వడిదుడుకులను, ఎగుడుదిగుడులను, మాంద్యాన్ని, అవ్యవస్థను తొలగించి, అటు ఉత్పత్తిదారులకు, ఇటు వ్యాపారులకు స్థిరత్వాన్ని కలిగించే ప్రయత్నంలో ప్రభుత్వం విఫలమవడం చూస్తే, ఇంతవరకు ప్రభుత్వానికి ఈ సమస్యపట్ల శ్రద్ధాసక్తులు కానీ, అభిమానం కానీ వున్నట్టు స్పష్టత కానీ లేదు.

అందుకేనేమో హైదరాబాద్ సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వం పైకి నిరసన వ్యక్తంగాను, నిర్మొగమాటంగాను, కుండ బద్దలు కొట్టినట్టు అంతిమంగా...

ఇంతటి అర్థిక ప్రయోజనాలు సమకూర్చుతున్న పొగాకు ఉత్పత్తి కేంద్రమైన ఆంధ్రప్రదేశ్‌లో దానికి సంబంధించిన కేంద్ర కార్యాలయాలు లేదా కనీసం ఉపకార్యాలయాలైనా నెలకొల్పకపోవడం, ఆంధ్రులపట్ల పొగాకు సమస్యలపట్ల లక్ష్యం లేకపోవడమే అని అనుకోవచ్చు.

ఎరువుల సరఫరా

పొగాకు పంటకు మిగతా అన్ని పైరులకంటె రసాయనిక ఎరువుల అవసరం హెచ్చు. అమెరియా సల్ఫేట్, పాస్ఫేట్, పొటాష్ నైట్రోజన్ సగటున ఎకరాకు రెండువందల కిలోగ్రాములు అవసరం వున్నది ఇందుకు ప్రత్యేకంగా పొగాకు ఉత్పత్తిదారులకు అదనపు కోటాను మంజూరుచేసి సక్రమంగా తంట్లోర్ధరలకు సకాలంలో అందించవలసి వుండగా, ఈ మాత్రం సౌకర్యం కూడా కలిగించలేని నిస్సహాయ స్థితిలోవున్నది. ప్రభుత్వం ప్రభుత్వ ఖజానాకు ఇంతపెద్ద మొత్తాన్ని సమకూర్చుతున్న పొగాకు సమస్యకు ప్రాధాన్యత నొసంగకపోవడం శోచనీయం.

హెచ్చు ధరలుపెట్టి ఎరువులుకొని, అధిక వడ్డీలకు వరిసరి ఎరువులుకొని, అనేక వ్యయప్రయాసలకు ఓర్చి సందించి పొగాకు అమ్ముడుపోక నిల్వవుంచిపోతే ఆ రైతు అనుభవించవలసివచ్చే దుర్భర, దైన్యస్థితి మరి వివరణకు అందుకుందా?

ఎక్సయిజ్ సుంకం

నాటుపొగాకుకు అసలే ఎక్సయిజ్ సుంకం హెచ్చు. కిలోకు రు 2.60 వున్నది. అదే ఎక్కువగా వుండనుకొంటే ఇటీవల సంవత్సరం క్రితం కిలోకు రు 3.20 లకు పెంచారు. పైగా నాటుపొగాకులో హెచ్చుభాగం దేశంలోనే వాడకం జరుగుతుంది దేశంలో వాడకం జరిగే పొగాకుకు, పొగాకుకొనుగోలుదారు ఎక్సయిజ్ సుంకం వెంటనే చెల్లించవలసి వుంటుంది. అందువలననే, ఆంధ్రప్రభుత్వం ఈ విషయమై కేవలమైన దర్పాల పిదప నాటుపొగాకుకు ఎక్సయిజ్ సుంకం కిలోకు రూపాయి వరకైనా తగ్గించవలసినదిగా కేంద్రానికి విన్నవించినది.

అయితే, ఆంధ్రప్రదేశ్ నుంచి పన్నులరూపంలో వసూలుచేయగలిగే విలువ అన్యమెరుగని కేంద్ర ప్రభుత్వం ఇందుకు సుతరామూ ఇష్టపడడం లేదు

నాటుపొగాకును అపరిమితంగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ రైతులకు కనీస ధరలు ఇచ్చి కొనుగోలుచేసి అమ్ముకోవాలనేది సర్వత్రా ఆమోదించిన విధానం. ఆంధ్రప్రభుత్వమేమి, హైదరాబాద్ సదస్సేమి అదేసూచన చేయడం జరిగినది

ఆచార్యరంగా, రఘురామయ్యగార్ల కృషి

పార్లమెంటు సభ్యులు ఆచార్య రంగా దిల్లీలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, అర్థిక వాణిజ్య మంత్రులతో కూలంకషంగా చర్చించారు. మంత్రులతోను ముఖాముఖి సంప్రతింపులు జరిపి, ఉత్తరప్రత్యుత్తరాలు చేసి, పార్లమెంటులో ప్రస్తావనలు తెచ్చినప్పుడు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వప్రతినిధుల సమావేశాలు ఏర్పాటుచేయడం, శ్రీ రఘురామయ్య వ్యక్తిగతంగా పాల్గొనడం, ఎట్టకేలకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నాటుపొగాకు కొనుగోలు చేయవలసిన నిర్ణయాన్ని చేయించడం జరిగినది.

నాటుపొగాకు కొనడంలో అనుసరించదగిన పద్ధతులు విధానాలు అవరణ యుక్తాలైన రైతులకు లాభదాయకంగా వుండగల అనేక సూచనలు చేయడం కూడా జరిగింది.

కార్పొరేషన్ తొంటిచెయ్యి

నాటుపొగాకు ఎగుమతులకు ఎటువంటి పోటీ కాదని, ఎగుమతి చేయదగిన ఉత్పత్తులను మాత్రమే కొనాలని కేంద్రదిన పంస్థ కార్పొరేషన్ అంటూ తొంటిచెయ్యి చూపుతున్నారు

గత అయిదారు సంవత్సరాల నాటుపొగాకు ఎగుమతుల వివరాలను ఎత్తిచూపి 1964-65 పూర్వం ఏటా నాలుగు నుంచి ఎనిమిది మిలియన్ల కిలోగ్రాములవరకు నాటుపొగాకు ఎగుమతులు చేయడం జరిగినట్టు ఉదాహరించారు శ్రీ రఘురామయ్యగారు.

గత రెండు సంవత్సరాలలో ఎగుమతులు తగ్గడానికి మన కృషిలోపమేనని అయన గుర్తుచేశారు.

అప్పుడు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు ఎగుమతికి యోగ్యంగా వుండే గ్రేడులను మాత్రమే కొంటామన్నారు. అలాంటి నాటుపొగాకు ఏమాత్రం రెండు మిలియన్ల కిలోలు వుండగలదని అందరూ వెళారు ముందు కనీసం అంతవరకైనా కొనగోలు పెంటనే ప్రారంభించవలసిందిగా నిర్ణయం తీసుకొనడం జరిగినది

పోతే ఎగుమతులకు పనికిరాని గ్రేడుల పొగాకు ఇంకా మూడు మిలియన్ల వరకు మిగలగలదని, దానిని దేశంలోనే చుట్ట బీడీ, తంబాకు నిల్వం, తక్కువ రకం సిగరెట్లు తయారుచేసే వారు కొనేట్లు చేయడం ఒక పద్ధతిగా చేయవచ్చునని అందారు.

దేశంలో వాడే తక్కువరకం పొగాకు ఎక్సయిజ్ సుంకం తగ్గిస్తే వెంటనే వారం తిరక్కుండా సేలు అయ్యేటట్టు పోగలదు

ఇందులకై ఇంకా అందోళన చేయవలసే వుంటుంది.

హెచ్చుగా పండే కొన్ని పరివంగడాలు

మనదేశంలో సుమారు 360 లక్షల ఎకరాలలో వరిని పండిస్తున్నారు. అయితే, ఇంతవరకు హెక్టారుకు సగటున 1 1 టన్నుల వరి మాత్రమే పండుతున్నది. జపాన్‌లో పండించే ఎకరంలో పోల్చిచూస్తే ఇది నార్లవసంతు మాత్రమే. దీనికి కారణాలు ఇవి: (1) మనము ఉపయోగించే ఇందికొద్ది వరి రకములు ఎత్తుగా పెరిగి పేలపైకి వాలిపోవుట (2) ప్రధానమైన వరి పంటను వర్షాకాలంలో పండించుట వలన కిరణజన్య సంయోగక్రియ బాగుగా జరుగకపోవుట (3) వరిమొక్కల క్రింది భాగమునకు సూర్యరశ్మి పోకపోవుట. (4) కొరిలోజులో వరిచేనుకు నీరు తక్కువగా లభించుట గింజకట్టే సమయంలో తగినంత నీరు లేకపోవుట.

ఈ లోపాలను సవరించి అత్యధికమైన పంటను పండుటకు తొట్టదే తైచుంగ్ నేటివ్-1, ఐ ఆర్ 8, ఎస్. పి-130 మొదలైన కొత్త వరి రకములను ప్రవేశపెట్టారు. ఈ మూడింటిలో ఐ ఆర్-8 రకం తక్కిన రెండు రకాల కంటె ఎక్కువ పంట పండింది. దీనిని దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రవేశపెట్టుటకు ప్రయత్నములు జరుగుతున్నాయి.

ఐ. ఆర్-8 రకము బాక్టీరియల్ బ్లైట్ తెగులుకు తట్టుకొనగలదు. అయితే దీన్యమును వండినప్పుడు అన్నము తగుదుగా వుంటుంది ఈ లక్షణమును తొలగించుటకు కూడా భారత వ్యవసాయ సంస్థలో కృషి జరిగింది.

ఇటీవల దావృతి. తైచుంగ్ నేటివ్-1 రకములను కలిపి సంకర రకములను తయారుచేయడానికికూడా భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో పరిశోధనలు ప్రారంభించారు. ఎడిటి 27 అనే సంకర రకం వరి మద్రాసు రాష్ట్రంలో విశేషంగా వ్యాప్తిలోకి వచ్చింది. తంజావూరు జిల్లాలో ఇది హెక్టారుకు అయిదుటన్నుల పంటనందించింది.

కలుపు మొక్కలను అరికట్టుట

రసాయనికపు పెరుపులను వాడుట వలనను, తరచుగా నీరు పెట్టుట వలనను కలుపు మొక్కలు కూడా ఎక్కువగా పెరుగుతాయి పొటాషుగా వుండే ఈ వరిచేలలో కలుపు మొక్కలు ఎత్తుగా పెరిగినట్టయితే వరి మొక్కలకు తగినంత సూర్యరశ్మి లభించదు.

హెక్టారుకు 2 కిలోగ్రాముల పంటనప్పుడు, ఎఫ్-34 రకం మందును చల్లుటవలన ఒకరకం కలుపుమొక్కలు అరికట్టబడినాయి. హెక్టారుకు 1 కిలోగ్రాము పంటనప్పుడు ఎమ్. సి. పి. ఎ అనే మందును చల్లుటవలన వేరొక రకం కలుపు మొక్కలు అరికట్టబడినాయి. ఈ రెండింటిని చేరినగుమ కలిపి చల్లినప్పుడు ఈ రెండు రకముల కలుపు మొక్కలను అరికట్టుటకు వీలు కలిగింది. ఎస్-34 రకం మందు ఎంత పెరుగుటకు ఎమ్. సి. పి. ఎ కంటె దాగా తోడ్పడింది.

ఎస్-34 రకం మందును వీలుకలిగిన 1. కి రూ 17.25 లకు కొనాయిలోని ఒక సంస్థ అమ్ముతున్నది హెక్టారుకు కావలసిన 2 కిలోల ఎస్-34రకం మందుకు రూ 34.50 అవుతుంది. అయితే, దీనిని ఉపయోగించుటవలన హెక్టారుకు 15½ క్వింటాళ్ల ధాన్యము ఎక్కువగా పండింది. దీనివలన పైన పేర్కొన్న మందులను వాడి, కొత్త వరి రకములను లాభసాటిగా పండించవచ్చునని నిరూపించబడింది.

[ఐ.సి.ఎ.ఆర్.]

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ ఆగస్టు 25వ తేదీన మాట్లాడుతూ తమ రాష్ట్రం ఆహారోత్పత్తిలో పచ్చరాబీ పంటలలో స్వయం సమృద్ధిని పొందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచినట్టు పత్రికలు వార్త.

ధాన్యం వ్యాపారం: రైతాంగానికి వాటా

ఈ సంవత్సరం నవంబరు నెలనాటికి కోతకు వచ్చే ఎంత ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఇప్పటి నుంచి సన్నాహాలు తయారు చేయడానికి నిర్ణయించాయో, ఆ యా గ్రామాలలో సర్పంచులు పంచాయతీల నిర్వాహకులు తమ సంస్థల పూర్తి బోగ్గాను వచ్చే నెలాఖరులోగా శ్రీ వెలుతురి నల్లి పార్వతీశం, కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘం, తోటపాలెం, శ్రీకాకుళం పిన్ కోడ్ నెంబరు చిరునామాకు పంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

జి. వి. నరసింహరావు,
అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంఘం,

గోదావరి జిల్లాలలో బిస్సురూట్ల విస్తరణ

గౌతమి, పశ్చిమ గోదావరి జిల్లాలలో వంతెనలకు ప్రారంభోత్సవం జరిగి దాదాపు కాలమైనది. ఇంతవరకు ఆర్ టి సి వారు ఏర్పాటు గోదావరి నుంచి తూర్పు గోదావరి జిల్లాకు బస్సురూట్ల పేరులేదు. ఈ గోదావరిపుష్కరాల సందర్భంలో అయినా పరనాపురం, భీమవరం, పిడపర్తి నుంచి రాజమండ్రికి బస్సులను నడుపుతారని ఆశిస్తున్నాను. అలాగే కాకినాడ పట్టణానికి, అమలాపురానికి కూడా బస్సులు నడుపుతారని ఆశిస్తున్నాను. ఈ రూట్లు అనేక లక్షల ప్రయాణీకులకు సదుపాయంగా ఉండగలవు.

బి వి ఆర్. ప్రసాద్,
పాలకొల్లు.

హెచ్చు రాలుబడి పంటల సేద్యం

గుజరాత్ రైతులకు శిక్షణ కార్యక్రమం

అహ్మదాబాద్, ఆగస్టు 27—గుజరాత్ రాష్ట్రంలో 20 వేల రైతులకు ఎక్కువ రాలుబడి ఇచే పంటలు పండించడంలో ప్రతి ఏటా శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం అక్టోబరులో జామ్ నగర్‌లో నిర్వహింప బడుతుంది. దీని నిర్వహణ వ్యయం బడులకీల రూపాయలుంటుందని అంచనా.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ సాంద్ర వ్యవసాయ శిక్షణ డైరెక్టరు డాక్టర్ ఎస్ ఆర్. బాడువా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు ఈ స్కీము తయారు చేస్తున్నారు.

రాష్ట్రంలో ఈఏడాది పసుపు పంట

38 వేల టన్నులు ఉత్పత్తి కాగలదని అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— 1966-67 వ సంవత్సరంలో 38,100 ఎకరాలలో పసుపు పండించారని అంచనా

పశ్చిమ గోదావరి, నిజామాబాద్ జిల్లాలు మినహాయించి మిగతా అన్ని జిల్లాలలోను పసుపు పండించే ఎకరాల సంఖ్య అగినది.

ఈ ఏడాది పసుపు 38 వేల టన్నుల మేరకు పండగలదని అంచనా గత ఏడాదిలో 36,600 టన్నుల పసుపు ఉత్పత్తి అయినది.

గుజరాత్‌లో వరిధాన్యం నిర్బంధ సేకరణ

రద్దుచేయాలని ప్రభుత్వానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సూచన

అహ్మదాబాద్, ఆగస్టు 27— వరి ధాన్యం నిర్బంధ సేకరణను మానాలని గుజరాత్ ప్రభుత్వానికి రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సిఫారసుచేసింది.

గుజరాత్ శాసనసభ బడ్జెట్ సమావేశం ముగిసిన తర్వాత మొన్న రాత్రి జరిగిన గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొన్నారు.

నేపాల్ వ్యవసాయాభివృద్ధి

పశ్చిమ జర్మనీ తోడ్పాటు

ఖాట్మండూ, ఆగస్టు 27— నేపాల్‌లో సమగ్ర సాంద్ర వ్యవసాయ పథకానికి పశ్చిమ జర్మనీ తోడ్పడితోతున్నది. ఈ సందర్భంగా నేపాల్, పశ్చిమ జర్మనీల మధ్య త్వరలో ఒప్పందం జరగగలదు. మండీ, హిమాచల్‌ప్రదేశ్, కాంగ్రా, పంజాబ్‌లలో మాదిరిగా దశలవారీగా ఈ వ్యవసాయ అభివృద్ధి పథకం అమలు జరుపబడుతుంది

శ్రీ రాజేశ్వర దయాల్‌తో పాక్ హైకమిషనర్ భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27— పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ నిన్న లోక్‌సభ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్‌ను కలుసుకున్నారు.

ఈ సమావేశం సర్వాధ ప్రత్యేకమైనదేగాక అధికార ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రంలో ఈ ఏడాది నువ్వుల పంట

6, 00, 900 ఎకరాలలో వేసినట్టు అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— 1966-67 వ సంవత్సరంలో 6,00,000 ఎకరాలలో నువ్వులను పండించారని అంచనా. గత దాదాలో 5,54,000 ఎకరాలలో మాత్రమే నువ్వులను పండించారని అంచనా.

అంటే ఈ ఏడాది నువ్వులను పండించిన ఎకరాల సంఖ్యలో సగటుకంటే అభివృద్ధి కనుపించినది.

ఈ అభివృద్ధికి గల కారణాలలో నువ్వులకు మంచి ధరలు గిట్టుబాటు కావడం ఇదివరకు అవరాలపండించే పొలంలో ఈ ఏడాది నువ్వులు వేయడం ఇవి రెండూ ముఖ్యమైనవి.

అయితే, ఈఏడాది 32,800 టన్నుల నువ్వులు ఉత్పత్తి కాగలదని అంచనావేశారు. గత ఏడాదిలో 38,400 టన్నుల నువ్వులు వచ్చాయి. అంటే నువ్వుల ఉత్పత్తిలో ఈఏడాది 15 శాతం తగ్గుదల కనిపించినది.

జనవాక్యం

శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయాల చరిత్ర

శ్రీకాకుళం జిల్లాలో గల అన్నిరకాల గ్రంథాలయాలు, ఎక్కడ మండలాల చరిత్రను తయారు చేయడానికి నిర్ణయించాము. ఆ యా గ్రంథాలయాలు పరిసరమండలాల నిర్వాహకులు తమ సంస్థల పూర్తి బోగ్గాను వచ్చే నెలాఖరులోగా శ్రీ వెలుతురి నల్లి పార్వతీశం, కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘం, తోటపాలెం, శ్రీకాకుళం పిన్ కోడ్ నెంబరు చిరునామాకు పంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

జి. వి. నరసింహరావు,
అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంఘం,

గోదావరి జిల్లాలలో బిస్సురూట్ల విస్తరణ

గౌతమి, పశ్చిమ గోదావరి జిల్లాలలో వంతెనలకు ప్రారంభోత్సవం జరిగి దాదాపు కాలమైనది. ఇంతవరకు ఆర్ టి సి వారు పశ్చిమ గోదావరి నుంచి తూర్పు గోదావరి జిల్లాకు బస్సురూట్ల పేరులేదు. ఈ గోదావరిపుష్కరాల సందర్భంలో అయినా పరనాపురం, భీమవరం, పిడపర్తి నుంచి రాజమండ్రికి బస్సులను నడుపుతారని ఆశిస్తున్నాను. అలాగే కాకినాడ పట్టణానికి, అమలాపురానికి కూడా బస్సులు నడుపుతారని ఆశిస్తున్నాను. ఈ రూట్లు అనేక లక్షల ప్రయాణీకులకు సదుపాయంగా ఉండగలవు.

బి వి ఆర్. ప్రసాద్,
పాలకొల్లు.

పెత్తందారు

"గాలికికూడా...."



ఉత్తర వియత్నాం నౌకా స్థావరంపై అగ్నివర్షం

సైగాన్‌లో అమెరికా ప్రతినిధి వెల్లడి

బాంబుల దాడులను తగ్గించి శాంతి చర్చలను ప్రారంభించాలని అమెరికాకు డచ్ పార్లమెంట్ విజ్ఞప్తి

సైగాన్, ఆగస్టు 27—

అమెరికన్ సైటర్ బాంబరు విమానాలు మొన్న ఉత్తర వియత్నాం ప్రధాన నౌకా స్థావరంపై బాంబుల వర్షం కురిపించాయి.

ఈ స్థావరం చైనా సరిహద్దుకు సరిగా 30 మైళ్ళలో ఉంది.

ఉత్తర వియత్నాం కోస్తా దక్షిణ దగ్గరకు వాలే నౌకా స్థావరం ప్రధాన కేంద్రంగా ఉపయోగపడుతున్నదని గస్తీ నౌకలకు మరమ్మతులు చేసే 'డ్రైడాక్' ఈ కేంద్రంలో ఉందని అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఈ స్థావరంపై మొట్టమొదటగా బుధవారం నాడు దాడి జరిగిందని ఇన్ని జరిగిన దాడి అయిదవదని ఆయన తెలిపారు

ఈ స్థావరంలోని ఇతర భవనాలకు విశేషమైన నష్టాలు కలిగాయని ఆయన అన్నారు

అమెరికాకు డచ్ పార్లమెంట్ విజ్ఞప్తి

హేగ్, ఆగస్టు 27— వియత్నాం యుద్ధ దుర్యోధనను స్తంభింపచేసి, శాంతి సంప్రదింపులు ప్రారంభించాలని అమెరికాకు విన్న డచ్ పార్లమెంట్ విజ్ఞప్తి చేసింది.

వియత్నాంలో ప్రతినిధివర్గంలో తక్కువకు సంవత్సరం కావాలని కూడా డచ్ పార్లమెంటు కోరింది.

ఈ మేరకు ప్రతిపాదించిన తీర్మానాన్ని డచ్ పార్లమెంట్ 77-54 వోట్ల తేడాతో ఆంగీకరించింది

వియత్నాంలో బాంబుల దాడులను నిలుపుదల చేసే దంగా అమెరికాపై ఒత్తిడి తీసుకొనివారాలని డచ్ ప్రభుత్వాన్ని ఈ తీర్మానం కోరుతున్నది

రొడీషియాలో విప్లవవాదుల చర్యలు

బొలావాయో వద్ద తీవ్రంగా పోరాటం

సాలిస్‌బరి, ఆగస్టు 27 రొడీషియాలోని రెండవ పెద్ద పట్టణమైన బొలావాయోకు ఏడుమైళ్ళ దూరంలో ఆ దేశా విప్లవవాదులు, రొడీషియా ప్రభుత్వ దళాల మధ్య తీవ్రంగా పోరాటం జరుగుతున్నది

ఇప్పటివరకు నష్టం పట్టలేకపోయినట్టు పట్టణ అధికారులు తెలిపారు. ఉత్తరపు అంచులపై పడవుడు మరణించడం లేక గాయపడడం జరిగింది ఇంకా పోరాటం సాగుతున్నది. రొడీషియా వైపుగా పోలీసు విమానాలు వ్యతిరేకంగా 40 మంది విప్లవవాదులు పోరాడుతున్నారట. కడపన ఎదురోజులలో 18 మంది విప్లవకారులు చంపబడినారు తొమ్మిదిమంది పట్టుబడినారు.

ఇండియా, నేపాల్ సంబంధాలు

పెంపొందించడానికి కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 27— నేపాలీ రాయబారి దేశంతో సత్సంబంధాలు పెంచుకోవడం కొనసాగుతున్నదని నేపాల్ రాజు ఈ విషయంపై దాదా ఆనకితో పునరావృతి భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ యదునాథ్ ఖనాల్ పేర్కొన్నారు.

భారతదేశంలో ఆయన రాయబార పని విధి నిర్వహిస్తున్న సందర్భంగా భారత-నేపాల్ యువక మైత్రీసంఘం ఏర్పాటు చేసిన పోటీలకు సమావేశంలో ఖనాల్ ప్రసంగిస్తూ పై విధంగా తెలిపారు.

రెండు దేశాల యువకుల మధ్య సంబంధాలు పారదర్శకంపై నేపాల్ ఇండియాల రక్షణ సంబంధాలు ఆధారపడి వుంటాయని ఆయన అన్నారు భారత దేశం తన ప్రసుత ఇబ్బందులను అధిగమించి ఆర్థికపరమైన అభ్యుదయ దేశంగా తయారవగలదని యదునాథ్ ఖనాల్ ఆశించారు.

సింహళంలో సమ్మెకు కార్మికుల యత్నం

ప్రధాని హెచ్చరిక

కొలంబో, ఆగస్టు 27— అతివాద ట్రేడ్ యూనియన్ నాయకత్వాన సాధారణ సమ్మె జరిగే అవకాశం వుందని దృష్ట్యా అత్యవసర తంతో వ్యవహరించాలని సింహళం ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే వివిధ శాఖల కార్యదర్శులను హెచ్చరించారు

అదే విధంగా త్రివిధ సైనిక దళాల అధీనతలను కూడా ఆయన హెచ్చరిస్తూ ఎట్టి పరిస్థితిలైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని ఆదేశించారు.

వేతనాల పెంచాలని కోరుతూ ట్రేడ్ యూనియన్ నాయకులు సమ్మె చేయవలసి వచ్చినట్లయితే కార్మికులకు కష్టపెట్టి చేయడం అయితే మ్మె తేదీ మార్పుకు ఇంకా నిర్ణయం కాలేదు

అహమ్మదాబాద్, ఆగస్టు 27— టెక్స్‌టైల్ మిల్లులపై నిర్బంధంగా విధించిన అదనపు పెంపు చర్యలను ప్రతి కొరత దృష్ట్యా సెప్టెంబర్ నుండి తొలగించాలని తొలి ఎఫ్ ప్రసుత సంఘం కేంద్ర ప్రభుత్వానికి ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసింది

సవరణ

["ఆంధ్రజ్యోతి" ఆగస్టు 20వ తేదీ సంచికలోని, 21వ తేదీన కొన్ని ప్రకటనలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఋణం సేకరణ విషయమై ప్రకటించిన అప్పీలు టైటిల్‌లో "లక్ష్మి కాలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి ఋణం 1967" అనికాక "లక్ష్మి కాలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి ఋణం 1979" అని తప్పు కొనవలసిందిగా కోరుతున్నాము — మేనేజరు]

వర్గీకృత ప్రకటన

రూ 20/-లకే వాచి

మేము కొత్తగా తయారు చేస్తున్న స్కీముద్వారా రు 147/-లు కలుపగల రోమర్ పాప్యులర్ వాచి రు 20/- లకే పొందండి. ఈ రోజే ఆర్డరు చేయండి. Romer Agencies (AJ—15) Box 1441, DELHI-6

సోవియట్ యూనియన్‌తో పాకిస్తాన్ వాణిజ్యం

త్వరలో ఒప్పందంపై సంతకాలు జరిగగలవట

కరాచీ ఆగస్టు 27—పాకిస్తాన్ వాణిజ్య మంత్రి అబ్దుల్ ఖయూమ్ ఖాన్ నిన్న పెషావర్‌లో మాట్లాడుతూ సోవియట్ యూనియన్‌తో వస్తు వినిమయం, పారిశ్రామిక పై ఒప్పందం వాణిజ్యం ఒప్పందంపీద త్వరలో సంతకాలు జరగవచ్చునని తెలియజేశారు.

సోవియట్ యూనియన్‌తో పాకిస్తాన్ నిర్వహించదలచిన వాణిజ్యంలో ఇది ఒక భాగం మాత్రమే కాగలదని ఆయన విశదీకరించారు.

పాకిస్తాన్ రక్షణ పద్దు అప్పటిస్తాన్ గుండా వస్తువుల వినిమయం, పరిశ్రమ పై ప్రతిపాదనలు చేసినట్లు ఆయన వెల్లడించారు.

మలేసియాతో దౌత్య సంబంధాలు

ఇండొనేసియా ప్రభుత్వ నిర్ణయం

కౌలాలంపూర్, ఆగస్టు27— మలేసియాతో దౌత్య సంబంధాలను ఏర్పరచుకొనుటకు ఇండొనేసియా ప్రభుత్వం తన అయిష్టతను వ్యక్తంచేసింది. ఈ సంబంధంగా తమకు ఇండొనేసియా ప్రభుత్వం నుండి లేఖ అందినట్టు మలేసియా ప్రధాని ఉంకు అబ్దుల్ రహమాన్ తెలిపారు.

"ఘోరావ్" పై కేరళ కార్మికమంత్రి పరిశోధన

కాళికోట, ఆగస్టు 27 — కేరళ కార్మికమంత్రి శ్రీ మధై ముంబారన్‌కు "ఘోరావ్" తీవ్రమైన ఇబ్బందులు తయారైంది.

"దీని అర్థమేమిటో నాకు తెలియదు. ఈ రాక్షసిని గురించి పెక్కుమందికి విధాలుగా మాట్లాడుతారు" అని ఆయన విలేకరులతో అన్నారు.

దీన్ని గురించి చాలామందిని అడిగి చాలా వివరాలు తెలిసిన తరువాత ఇదేదో హిందువుల పెండ్లికి సంబంధించిన విషయమని నాకు తెలియవచ్చిందని శ్రీ మంబారన్ చెప్పారు.

[ఉత్తర హిందూస్థానంలో పెండ్లి కొడుకు ఊరేగింపుతో పెండ్లి కుమార్తె ఇంటికి వస్తాడు. అప్పుడు వధువుతో సహా ఆమె తరపు బంధువులు వరుడికి స్వాగతం ఇస్తారు. తరువాత వారిని ఇంట్లోకి తీసుకుపోతారు. దీనిని "ఘోరావ్" చేస్తారు. ఈ ఘోరావ్‌లో పాహూన్యాంగా వరుడు చేతిని తెల్లటి పాల్గొనడం సంప్రదాయంగా వస్తున్నది.]

దీనిఅర్థం ఇదయినప్పుడు "ఘోరావ్"ను ఎందుకు నిషేధించాలని ఆయన ప్రశ్నించారు.

"ఘోరావ్" పట్ల వ్యతిరేకమని కాదు దానిని తప్పడం లేదని ఆయన అన్నారు. ఈ మాట కార్మిక ఉద్యమంలో తీసుకొచ్చే పెద్ద మార్పేమీ లేదని ఆయన అన్నారు.

రాంచీ మృతుల సంఖ్య 55 కు పెరుగుదల

పరిస్థితిని స్వయంగా పరిశీలించివచ్చిన రాష్ట్ర హోంమంత్రి శ్రీ తివారీ ప్రకటన

చనిపోయినవారిపట్ల ముఖ్యమంత్రి సిన్హా సానుభూతి: ప్రశాంతిని పునరుద్ధరించడానికి శాయశక్తులా కృషికి హామీ

రాంచీ, ఆగస్టు 27—

రాంచీ అల్లర్లలో నిన్న సాయంత్రం వరకు 55 మంది మరణించినట్టు బీహారు పోలీసు మంత్రి శ్రీ రామానంద్ తివారీ నిన్న రాత్రి పత్రికల వారితో చెప్పారు.

గుంపును చెదరగొట్టడానికి గత రాత్రి పైన్యం మూడుసార్లు కాల్పులు జరిపింది. ఈ కాల్పులవల్ల ఎవరికీ ప్రమాదం జరగలేదని ఆయన అన్నారు మొన్న, నిన్న కలిపి 26 కర్ఫేలాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయనఅన్నారు 42వ తేదీన అల్లర్లు ప్రారంభమైన దగ్గరనుంచి 106 గురు గాయపడారని శ్రీ తివారీ అన్నారు

అల్లర్లను పురస్కరించుకొని ఇప్పటి వరకు 795 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

రాంచీ సంఘటనల పట్ల ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరచారు నేటి సాయంత్రానికి హింసా చర్యలను అణచడానికి తీసుకోవలసిన చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.

ఈ సిన్హా కొందరు తన మంత్రివర్గ సహచరులను వెంటబెట్టుకొని రాంచీ పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి ఇక్కడికి వచ్చారు. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా నిన్న ఇక్కడికి వచ్చారు

శాంతిభద్రతలను పరిరక్షించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు

బీహారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఆరోపణ

ఇటీవల సంభవించిన రాంచీ అల్లర్లలో కనీసం 40 మంది అయినా చనిపోయి ఉంటారని బీహారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామేంద్రమిశ్రా నిన్న ఒక పత్రికా గోష్ఠిలో ఆరోపించారు

వారి ఎవరికార్యదర్శి శ్రీ రామ్‌విలాస్ కర్మకోపాలా మొన్న రాంచీనుంచి తిరిగివచ్చిన అనంతరం రాంచీ అల్లర్లకు మూలకారణం కనుగొనడానికి ఒక అర్థపని నియమించాలని శ్రీ మిశ్రా డిమాండ్ చేశారు.

ఇది చాలా తీవ్రమైన విషయమని, రాష్ట్రంలో మరియు ఇతర ప్రాంతాలకు కూడా ఈ అరాజకత్వం వ్యాపించే ప్రమాదమున్నదని ఆయన అన్నారు.

లోహియా విజ్ఞప్తి

యువకులు, ముఖ్యంగా బీహారు యువకులు శాంతిని, మానవత్వాన్ని నిర్వీర్యంచేసే వర్గ ద్వేషంలో పాలు పంచుకోరాదని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టరు రామమనోహర్ లోహియా విజ్ఞప్తి చేశారు.

బీహారు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ నుంచి రాంచీ సంఘటనలకు సంబంధించి పోలీసులో అందిన సమాచారాన్ని పురస్కరించుకొని లోహియా పై విజ్ఞప్తిచేశారు.

60 లేక అంతమంది ఒక గుంపుగా బయలుదేరి తీవ్రవాహాలైన ఒకరిద్దరు వ్యక్తులపైకి కత్తితో పొడవగల నిశ్చిత స్థాయికి దిగజారిన జాతి విద్వేష దురాక్రమణను ఏ మాత్రం తట్టుకోజాలదని, చివరకు అది అంతర్గతంగా కుళ్ళి నశించిపోవడాలకు దని డాక్టర్ లోహియా అన్నారు.

ఉద్యోగులు, యజమానుల సంబంధాలు

సుహృద్భావ పూర్వకంగా వుండాలని కేంద్రమంత్రి శ్రీ హాథీ వివరణ

లొంబాయి, ఆగస్టు 27 — ఉద్యోగులు-యజమానుల మధ్య సంబంధాలు సుహృద్భావ పూర్వకంగా వుండాలని, అప్పుడు పరిశ్రమలు సజావుగా నడుస్తాయని కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైకిషన్‌లాల్ హాథీ నిన్న చెప్పారు

బ్రాన్చ్‌వోర్క్, డాక్ వర్కర్ల యూనియన్ తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ పోర్టు డాక్ వర్కర్లు ఇటీవల సమ్మె చేయగలరని తెలిపిందని పరిశీలించి చేసుకొన్న ఒప్పందానికి త్వరలో అమలు చేయడం జరుగుతుందని శ్రీ హాథీ చెప్పారు.

వర్కర్ల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వంలో పోర్టు-డాక్ వర్కర్లకి పీ పమర్థత ఆదర్శవంతమైనదని ఆయన అన్నారు.

కార్మికుల న్యాయమైనవి కోర్కెలను ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ హాథీ హామీ ఇచ్చారు.

బొంబాయి దుర్ఘటనలో మృతుల సంఖ్య 14 కు పెరుగుదల

లొంబాయి, ఆగస్టు 26— శ్రీకృష్ణ జన్మదినం రాత్రి ఖుర్లాలో ఒక కాలనీలో పెంచి పాలను త్రాగి, పక్షవాతానికి 15 మందిలో మరి ఆరుగురు మొన్న ఆసుపత్రిలో మరణించారు, దీనితో మృతుల సంఖ్య 14 కు పెరిగింది.

ఎనమండుగురు మొన్న మరణించారు అర్థరాత్రి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు ఒక స్త్రీని ఆసుపత్రి నుంచి డిస్చార్జిచేశారు

ఈజిప్షియన్ విమానం కూల్చివేత

(1 వ పేజీ తరువాయి)

తర్వాతనే విమానం మొత్తం 13 రాష్ట్రాలను సమీకరించడానికి అప్పటి నుంచి దొంగ మార్గాల ద్వారా ప్రయత్నాలు జరిగాయి.

ఇప్పటికే పది అరబ్ రాష్ట్రాల నుంచి ఇక్కడికి మంత్రుల స్థాయి ప్రతినిధివర్గాలు వచ్చాయి. లెబనాన్, సిరియా, అల్జీరియా ప్రతినిధివర్గాలు కూడా హాజరు కాగలవని భావిస్తున్నారు.

శ్రీ పీర్జాదా ప్రకటన

కయిరో ఆగస్టు27—అరబ్ టూరాగాం నుంచి ఇజ్రాయెల్ పర్యటనకు ప్రెసిడెంట్ నాసర్ ప్రత్యేకవిమానం వెళ్ళినట్టు తాను ఆయనతో రెండు రోజుల క్రితం జరిపిన తరువాత తెలిసినట్టు విన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షరీఫుద్దీన్ పీర్జాదా తెలియజేశారు.

వ్రస్తుతం అరబ్ దేశాలను సందర్శిస్తున్న శ్రీ పీర్జాదా ఇప్పటికి ఇరాన్, సిరియా, లెబనాన్ రాజధానులతో సంప్రతింపులు జరిపారు.

ఈ చర్చల ద్వారా అరబ్ దేశాలలో సమస్త లక్ష్యంపై మొత్తంమీద ఏకాభిప్రాయం వున్నట్లు తేటతెల్లమైందని. ఆ లక్ష్యానికి పూర్తి తోడ్పాటును అందజేయడానికి పాకిస్తాన్ హామీనిచ్చినదని శ్రీ పీర్జాదా ఉద్ఘాటించారు.

అరబ్ దేశాలకు పాకిస్తాన్ చేయూత నివ్వడంవల్ల పాశ్చాత్య రాష్ట్రాలతో దాని సంబంధాలు ఏమాత్రం దెబ్బతినవని ఆయన విశదీకరించారు.

ఆఫ్రికా సమైక్యసాధన సంఘం శిఖరాగ్రసభ

కయిరో, ఆగస్టు 27—సెప్టెంబర్ 11 వ తేదీన కవపాసాలో ప్రారంభం కానున్న ఆఫ్రికన్ సమైక్య సాధన సంఘం శిఖరాగ్ర సభలో ఎథియోపియా సంక్షోభాన్ని తర్కానికి పెట్టాలని యైనైటెడ్ అరబ్ రిపబ్లిక్ కోరుకుంటున్నట్టు నిన్న ఇక్కడ అధికార వార్తా పత్రిక "అల్ అహ్రామ్" వెల్లడించింది.

ఈ సమస్యపై వివాదాలు పొడమనకుండా చూడడానికి కయిరో ఈ పద్ధతిని తీసికొన్నట్టు ఆ పత్రిక వివరించింది

బహుళరాజ్యసమితిలో అరబ్-ఇజ్రాయెలీ యుద్ధంపై ప్రతిపాదితమైన అరబ్ అనుకూల తీర్మానాలకు వ్యతిరేకంగా పెక్కు ఆఫ్రికన్ రాజ్యాలు వోటుచేశాయి.

టునీషియా వైఖరి

టునిస్, ఆగస్టు 27— ఇజ్రాయెల్‌తో యుద్ధస్థితికి స్వస్తిచెప్పి, యూరు రాజ్యాలకు టునీషియా ప్రెసిడెంట్ హబీబ్ బోర్గీబా విజ్ఞప్తిచేశారు

అరబ్ లీగ్ వైఖరి

కయిరో, ఆగస్టు 27— అరబ్ లీగ్ కార్యదర్శి జనరల్ శ్రీ ఎ. కె. షాదేన్ జర్మనీలో జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశంలోను, మంగళవారం నాడు ప్రారంభం కానున్న శిఖరాగ్ర సభలోను పాల్గొనవలసిన తెలియచేసింది.

ఈ సభలు అరబ్ లీగ్ ఏర్పాటుచేసినట్టివి కావని శ్రీ షాదేన్ అన్నారు.

టునీషియా నాయకుడు శ్రీ బోర్గీబా ప్రసంగం అరబ్ విదేశాంగ మంత్రులకు దిగ్భ్రాంతి కలిగించినట్టు తెలుస్తున్నది.

ఎత్తిన అసమ్మతి సంక్షోభంవల్ల తన అనారోగ్యాన్ని ప్రదర్శించి అరబ్ శిఖరాగ్ర సభ చేయగల నిర్ణయాలకు తాను బద్ధుడనై వుండకూడదని విశదీకరించడమే శ్రీ బోర్గీబా ప్రసంగం ముఖ్యోద్దేశ్యం కాగలదని భావిస్తున్నారు.

మైసూర్ రాష్ట్రంలో స్వాతంత్ర్య యోధులకు నెలసరి పెన్షన్

బెంగుళూర్, ఆగస్టు 27—అక్టోబర్ నెల నుంచి మైసూర్ రాష్ట్రంలోని స్వాతంత్ర్య యోధులకు నెలకు 50 రూపాయల పెన్షన్ చెల్లిస్తుంది. ఈ పెన్షన్ 55 సంవత్సరాలు పైబడిన రాజకీయ యోధులకే లభిస్తుంది. ఈ పథకం క్రింద మైసూరు రాష్ట్రంలో 13 వందల స్వాతంత్ర్యయోధులకు ప్రయోజనం కల్గుతుంది. ఈ రాష్ట్రంలో వివిధ జయన్నులో ఉన్న స్వాతంత్ర్యయోధులు 45 వందల మంది ఉన్నారు.

ఉర్దూ వివాదం

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం గెజిట్లను ఉర్దూలో కూడా విడుదలచేయడం అత్యంత గర్హనీయమని డాక్టర్ జోషీ అన్నారు. ఈ ఉర్దూ పరిపాలన విషయంగానే కాకుండా రాజకీయంగా కూడా అనేక చిక్కు సమస్యలను తెచ్చిపెట్టగలదని ఆయన అన్నారు.

నిరసన వ్రతం కొనసాగింపు

ఇది ఇట్లావుండగా అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అంబికాప్రసాద్ నాయకత్వాన పదిమంది పాల్గొన్నవ్రతం నేడు మూడవరోజులో ఎడింది.

ప్రజలు తమ హక్కులు కాపాడుకోవడానికి కృతనిశ్చయులై ఉన్నట్టు కరూపించడానికి తాము నిరాహారదీక్ష పూనడం జరిగిందని ఆయన అన్నారు. ఉర్దూ ఆందోళన ఎట్టి పరిస్థితులలోను మత విషయమైన ఆందోళనకాదని ఆయన అన్నారు. తమ కోర్కెలు నెరవేరేవరకు నిరాహారదీక్ష కొనసాగుతుందని ఆయన అన్నారు.

ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసు ఏర్పాటు

రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

చర్లపల్లివద్ద కేబుల్ ఫ్యాక్టరీకి స్థలం మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 27—

ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిన్న ఆమోదించింది.

జూనియర్ ఇంజనీరు నేటివరకు వైద్య, ఆరోగ్యశాఖల పరిధిలో కూడా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

రెండవ కేబుల్ ఫ్యాక్టరీ స్థాపన విషయం చర్లపల్లివద్ద 400 ఎకరాల భూమిని ఉచితంగా కేంద్ర ప్రభుత్వానికి వినియోగించడానికి కూడా మంత్రివర్గం ఆమోదించింది.

ఆహార పరిస్థితిపై చర్చ

ఆహార పరిస్థితిని గురించి చర్చించి, ధాన్య సేకరణ విషయంలో వివిధ పద్ధతులను పరిశీలించారు.

ఆహార పరిస్థితిని గురించి ధాన్య సేకరణను గురించి తరిగి పెప్టెంబర్ 24 వ తేదీన మంత్రివర్గం తర్వాత జరుపుతుంది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉత్పన్నమవుతున్న పరిస్థితిని. పండల స్థితిని కూడా పరిశీలించారు.

ధాన్య సేకరణ విధానాన్ని వివరంగా సమీక్షించినట్టు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు

కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ

కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీకి 14.56 లక్షల రూపాయల మేరకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ డివెంచర్ల జారీ చేస్తుంది. హామీ వుండడానికి రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ

చైనా జోక్యం పట్ల నిరసన

మదురై, ఆగస్టు 27— భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం. ప్రసుతం అమలుపరిస్తున్న విధానంపై చైనా రేడియో, పీకింగ్ పీపుల్స్‌డైలీ చేసిన ప్రకటనలు, మర్మంలు అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ తన అసమ్మతిని ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు భారతదేశ పరిస్థితులపై చేసే మదింపును వేరే అంచనాలను తాము గ్రుడ్డిగా అనుసరించలేమని, భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర విధానాన్ని అనుసరించగలదని, తన కార్యక్రమాన్ని రూపొందించుకొనగలదని ఒక తీర్మానంలో వ్యక్తంచేశారు.

దేశ రాజకీయ పరిస్థితిని అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ చర్చించింది. ఈ కమిటీ మూడురోజులసమావేశం మొన్న సమాప్తమైంది.

ఎత్తిన బెంగాల్ కేరళలోని మిశ్రమ మంత్రివర్గాలను గురించి కూడా అతివాద కమ్యూనిస్టు పార్టీ చర్చించింది.

శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి సాధన

డాక్టర్ సరాభాయి వివరణ

బొంబాయి, ఆగస్టు 27— శాస్త్రీయ సాంకేతిక జ్ఞానం చెప్పి వాస్తవాల ఆధారంగా నిర్ణయాలు గైకొనడంలో కచ్చితంగా పనులతో సహకరిస్తే త్వరితగతిన అభివృద్ధి సాధ్యం కాగలదని అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్ సారాభాయి వివరించారు.

భారతీయ సాంకేతిక సంస్థ అయిదవ స్వాతంత్ర్యదినం సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ సారాభాయి వాస్తవ జీవితంలో శాస్త్రీయ పద్ధతులు ఆచరించకుండా అభివృద్ధి సాధన అసాధ్యమని అన్నారు.

శ్రీ కామరాజ్ వృద్ధమాతృ శివగామి అమ్మాళ్‌కు అస్వస్థత

మదురై, ఆగస్టు 28—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తల్లి శివగామి అమ్మాళ్ గత రెండు రోజులనుంచి అస్వస్థులై వున్నారు.

ఆమె వయసు 85 సంవత్సరాలు ఆమె రక్తపోటుతో బాధపడుతున్నట్టు నిన్న అమెను కలుసుకొనడానికి విజయ నగరానికి వెళ్ళిన పత్రికల వారికి తెలియజేయబడింది అందువల్ల వారు ఆమెతో సంభాషించకుండానే వెళ్ళిపోయారు.

ఇటీవల ఎన్నికలలో తన కుమారుడైన శ్రీ కామరాజ్ ఎరాకయం పొందినప్పటి నుంచి శివగామి అమ్మాళ్ తరచుగా అస్వస్థతకు లోనవుతున్నట్టు శ్రీ కామరాజ్ సోదరి శ్రీమతి నాగమ్మాళ్ తెలియజేశారు

(యు. ఎన్. ఐ)

కోయంబత్తూరు, ఆగస్టు 27— కోయంబత్తూరు ప్రాంతంలోని దాదాపు 80 తోటి మిల్లులలో 55 వేలమంది కార్మికులు నాల్గు రోజులుగా పాల్గొన్న సమ్మెను నిన్న విరమించారు, తిరుచిరాపల్లిలో మొన్న రాత్రి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురైకు, ట్రేడ్ యూనియన్ నాయకులకు మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఒప్పందం కుదిరింది.

అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల సభ

రాష్ట్రపతితో ఆహ్వాన సంఘం ప్రముఖుల భేటీ

హైదరాబాద్, ఆగస్టు 27— అఖిల భారత వార్తా పత్రికల సంపాదకుల మహాసభ ఆహ్వాన సంఘం బ్రెక్నన్ శిక్షణ ఆర్. పట్టాభిరామ్, కార్యదర్శి శ్రీ మొయిన్ పరూకీ నేతృత్వంలో ప్రముఖులు యదువీర్, జావిద్ అలీఖాన్ నిన్న రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌ను రాష్ట్రపతి నిలయంలో కలుసుకొని, హైదరాబాద్‌లో మహాసభ జరపడానికి చేసిన ఏర్పాట్లను వివరించారు.

సెప్టెంబర్ ఒకటవ తేదీన రాష్ట్రపతి సభను ప్రారంభిస్తారు. సభకు హాజరయ్యే ప్రతినిధులందరకు రాష్ట్రపతి నిలయంలో విందు, ఆహ్వాన సంఘంద్వారా రాష్ట్రపతి ఆహ్వానాలు అందజేశారు.

'జమ్మూ, కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి'

అఖిలభారత హిందూ మహాసభ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 27— జమ్మూ-కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను విధించాలని అఖిల భారత హిందూమహాసభ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ రామ్‌సింగ్ నిన్న కోరారు.

ఈ మేరకు రాష్ట్రపతి ప్రధాని, హోం మంత్రులకు ఆయన నిన్న టెలిగ్రాములు పంపారు.

సైనికులే తీరని కాశ్మీర్‌పండిట్ బాలికను ఎత్తుకొనిపోయి బలవంతంగా మరొక మతస్థునికి వివాహంచేసిన సంఘటనవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి వేడు కాశ్మీరులో నిర్వహించిన హిందూ మహాసభ ప్రతినిధి వర్గానికి ప్రొఫెసర్ రామ్‌సింగ్ నాయకత్వం వహించారు.

కాశ్మీరు పోలీసులు ప్రదర్శకులపై లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం జరిపిన సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు.

నిన్న ఊరేగింపు జరుపుతున్న హిందువులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపిన పరిణామంగా 300 మందికి తీవ్రంగా గాయాలు తగిలినట్టు ప్రొఫెసర్ రామ్‌సింగ్ ఆ టెలిగ్రామ్‌లో వివరించారు. రాష్ట్రంలో ఇటీవల అల్పసంఖ్యాక వర్గాల ప్రాణాలను ఆస్తులకు రక్షణ కల్పించడంలో కాశ్మీరు ప్రభుత్వం వైఫల్యం చెందినట్టు ఆయన పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను విధించి, పండిట్ బాలిక పరమేశ్వరీదేవిని తిరిగి ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అంతేకాకుండా ఆ బాలికను ఆమె తల్లి దండ్రులను ఢిల్లీ తీసుకొని రావాలని ఆయన కోరారు.

ప్రొఫెసర్ రామ్‌సింగ్ నేడు హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లాను కలుసుకొని వాస్తవ పరిస్థితి గురించి వివరించారు.

సెప్టెంబర్‌లో ఫిలిం అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ప్రభుత్వం సెప్టెంబర్ మూడవవారంలో 1966 ఫిలిమ్‌లకు ఇచ్చే జాతీయబహుమతులను ప్రకటిస్తుంది.

ఈ బహుమతులను అదే రోజున ఇక్కడ జరిగే పథకంలో ప్రదానం చేస్తారు.

13 భాషలలో 78 కథాచిత్రాలు 23 డాక్యుమెంటరీలు 15 విద్యా విషయక చలనచిత్రాలు, అరు ప్రయోగాత్మకాలు, పది బాలల తరగ చిత్రాలు పోటీకి వచ్చాయి.

రైల్వేల ఆదాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— గత జులై నెలలో భారత రైల్వేలు రాబడి రు. 65.68 కోట్లు ఉన్నది. పరుకులర్ గాణాపై రైల్వేలు రు. 39.74 కోట్లను, ప్రయాణీకుల రవాణాపై రు. 21.8 కోట్లను ఆర్జించాయి మిగతా మొత్తం లగ్గేజి పార్సిళ్ళు ఇతరు ఇల్లం ఆదాయం క్రింద వచ్చింది.

నర్సాపురం మున్సిపాలిటీ వేలము ప్రకటన

నర్సాపురం పట్టణములో జరుగనున్న పుష్కరములకు 7.9.67 నుంచి 30 9 67 వరకు టోలుగేటు వసూలు. యాత్రికులమీద వసూలు వసూలు చేసుకొనుటకు హక్కు 2.9 67 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నర్సాపురం మున్సిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. వివరములు మున్సిపల్ ఆఫీసు నందు పొందవచ్చును.

(సం) ఎన్.జె. సుందరరావు,
సెక్రటరీ. ది 25.8.67.

మూత్రవ్యాధి రోగులకు ఆపరేషన్ అవసరం లేదు — వంశధార విషధం లేదు.

శ్రీ S.M. కాంత్రి ఈ నెల 31 రాత్రి 8 గంటలవరకు విజయవాడలో వుంటారు.

M.S. పాషా, మేనేజరు.
రూం నెం. 75, మెట

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్థికశాఖ పథకం

నిత్యజీవితావసర వస్తువుల ధరల స్తంభనకు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసే సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 28—

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి, ఆర్థిక సుస్థిరత సాధనకు ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించవలసి వుంది.

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు కరవు భత్యంలో కొంత భాగాన్ని రొక్కం రూపంలో చెల్లించకుండా వాయిదా వేయడంతో పాటు, ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో అత్యున్నత పదవులలో వున్నవారి వేతనాలపై ఆంక్షలు విధించడానికి ఉద్దేశించిన శ్రీ మురార్జీదేశాయ్ రూపొందించిన పథకం కూడా ఇందులో వున్నది

శ్రీ మురార్జీ పథకం ప్రకారం ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో ఉన్నతోద్యోగాలలో వున్నవారు ఒక పరిమితికిమించి జీతాలను గాని భత్యాలుగాని రొక్కం రూపంలో తీసుకొనరాదు. ఆ మొత్తాన్ని ప్రావిడెంట్, పండ్‌లో గాని, పేమెంట్స్‌లోగాని చేయాలి.

ఉన్నతోద్యోగుల వున్నవారికి రొక్కం రూపంలో నెలకు అయిదువేల రూపాయలకు మించి రొక్కం రూపంలో ఇవ్వరాదని ఆయన సూచించారు

నిత్యజీవితావసర వస్తువుల ధరల స్తంభన, జీతాలు, డివిడెండ్‌పైన పరిమితులు విధించాలని కూడా మంత్రిత్వశాఖ రూపొందించిన పథకంలో సూచించింది.

వస్తువుల దిగుమతులను తగ్గించడానికి, వస్తువుల ఎగుమతిని అరికట్టడానికి, పట్టణ ప్రాంతాలలో అనుమతులు లేకుండా కొత్త కట్టడాలు కట్టకుండా చూడడానికి గట్టి కృషి జరగాలని ఉపప్రధాని సూచించారు.

ఆదాయం పన్నుచట్టం సవరణ

ఆదాయం పన్ను ఎగవేసేవారిని కఠినంగా శిక్షించడానికి వీలుగా ఆదాయంపన్ను చట్టాన్ని సవరించవలసి వున్నది.

హాంకాంగ్‌లో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలు

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

హాంకాంగ్, ఆగస్టు 28 — కమ్యూనిస్టులు నేడు బ్రిటిష్ వ్యతిరేక నినాదాలుచేస్తూ హాంకాంగ్ నగరంలో ప్రదర్శనలు జరుగగా, వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగించారు

ప్రభుత్వ దమనకాండకు ప్రతిపటించడానికి తాము ఈ ప్రదర్శనలు చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించిన వెంటనే విద్యార్థులు చెల్లాచెదురై పోయారు.

గత మేలో పెద్ద అల్లర్లు జరిగిన తర్వాత ఇక్కడ ప్రదర్శనలు జరపడం ఇదే ప్రథమం.

సెంట్రల్ మార్కెట్‌వద్ద కార్మికులు మరొక ప్రదర్శన జరిపారు.

మణిపూర్‌లో నాగజాతి వారు నివసించే ప్రాంతాలు

నాగభూమి ప్రభుత్వానికి మార్పిడి చేయబోరట

కలకత్తా, ఆగస్టు 28— మణిపూర్ రాష్ట్రంలో నాగజాతి వారు నివసించేమూడు పరి డివిజన్లను నాగభూమికి మార్పిడి చేయబోమని కేంద్రం తమకు గట్టి హామీ ఇచ్చినట్లు మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కొయిరెంగ్ సింగ్ విన్న ఇక్కడ అన్నారు.

ఈ మూడు పట్ట డివిజన్లు నాగవిద్రోహాలకు కేంద్రానికి జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం కిందికి వచ్చాయి

కొత్తగూడెం వద్ద ఎరువుల ఫ్యాక్టరీ

ప్రభుత్వరంగంలో నెలకొల్పే విషయాన్ని ఫర్టిలైజర్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 26—

ప్రభుత్వ రంగంలో కొత్తగూడెంవద్ద ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఇండియా ఫర్టిలైజర్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నట్లు నే దిక్కడకు తెలియవచ్చింది.

కొత్తగూడెంవద్ద స్థాపించే ఈ ఫ్యాక్టరీ బొగ్గు ఉత్పత్తులపై ఆధారపడి పనిచేయగలదని తెలుస్తున్నది. నేప్తా ఉత్పత్తులపై ఆధారపడి పనిచేసే ఎరువుల ఫ్యాక్టరీకన్నా, ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అధికంగా వ్యయం కాగలదని, అయితే కొత్తగూడెంలో ఈ ఫ్యాక్టరీని స్థాపించడ వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయి. అంతే కాకుండా ముడి దామ్రగని దిగుమతి చేసుకొనవలసిన అవసరం వుండదు.

కొత్తగూడెంలో బొగ్గు ఉత్పత్తులపై ఆధారపడి పనిచేసే ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి 1958 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక లైసెన్సును సంపాదించింది. అయితే కొంతకాలం తరువాత ఈ లైసెన్సుకు ప్రయివేటు వ్యక్తులనరం కాగా, వారు దానిని నేప్తా ఉత్పత్తులపై ఆధారపడి పనిచేసే ఫ్యాక్టరీగా మార్చివేశారు. కొన్ని నెలల క్రితం ప్రయివేటు వ్యక్తులు ఈ ఫ్యాక్టరీ నిర్మాణం తమ కసాధ్యమని వివరిస్తూ లైసెన్సును తిరిగి అప్పగించారు

అందువల్ల ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

రష్యాకు అమెరికా రహస్యాల వెల్లడి

ఇద్దరు సైనికోద్యోగులపై నేరారోపణ

వాషింగ్టన్, ఆగస్టు 28— అమెరికా రహస్యాలను సోవియెట్ యూనియన్‌కు తెలియజేయడానికి కుట్రపన్నారని ఇద్దరు అమెరికా సైనికోద్యోగులపై నేరాన్ని మోపినట్లు న్నారు. ఇక్కడి అధికారపూర్వకంగా వెల్లడించారు.

ఆ ఇద్దరు ఉద్యోగులలో ఒకరు స్టాఫ్ సార్జెంట్ లియోనార్డ్ స్పాన్సు. రెండవవాడు సార్జెంట్ జి జిలిపేన్ హరిస.

ఈ ఇద్దరు సైనికోద్యోగులకు సోవియెట్ దౌత్య ప్రతినిధులతో సంబంధాలు వున్నట్లు అమెరికన్ అధికారులు తెలియజేశారు.

ఆఫ్రికన్లపై రొడీషియా ప్రభుత్వం దౌర్జన్యకాండ

23 మంది జాతీయవాదుల మృతి

సాలిస్బరీ, ఆగస్టు 26.రొడీషియా భద్రతా దళాలు 23 మంది ఆఫ్రికా జాతీయవాదులను చంపినట్లు, 26 మందిని బైరీలుగా పట్టుకున్నట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మరి కొమ్మిది మంది కూడా బోట్స్ వానాలో అరెస్టు చేయబడినారని, వారిలో ఒకరు అక్కడే మృతి చెందారని అధికారిక వార్త ప్రకటించారు.

గత రెండు రోజులలో పట్టుబడిన ఏడుగురు ఆఫ్రికా జాతీయవాదులను అమలు చేసినట్లు ఆ ప్రకటన పేర్కొన్నది.

రొడీషియా భద్రతా దళాలపైన అరుస్తూ మృతి చెందగా, 12 మంది గాయపడినారు.

బట్టుడా, ఆగస్టు 25 — నేపాల్ జాతీయ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మహేంద్ర పునర్మిర్మి బాబు. ఈ కొత్త మంత్రివర్గానికి రాకుమారుడు బమండేర అధ్యక్షుడుగా వుంటాడు.

మరో రాజీ మితవ్యయ ప్రవృత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— భారత ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ మితవ్యయతను తనకుగల పేదను మరొకసారి నొక్కి చెప్పుకున్నారు

తన ఎనిమిదిరోజుల జపాన్ పర్యటనకు 12 పాత్రల స్టెర్లింగ్ విలువ మారక ద్రవ్యాన్ని తనవెంట తీసుకెళ్ళారు అనుకుంటే ఈ మొత్తాన్ని ఒక పెన్నీ కూడా ఖర్చుచేయకుండా అయన దేశానికి తిరిగి తీసుకొని వచ్చారు

ఇదిగాక ఉపప్రధాన మంత్రి రోజుకు రెండువొందల పౌండ్ల స్టెర్లింగ్ జీతాలలో ఇండియా కార్యాలయం నుంచి తీసుకోవడానికి వీలుంది. ఈ సౌకర్యాన్ని కూడా అయన వినియోగించుకోలేదు

హరియానా, పంజాబలకు గవర్నర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 26— పంజాబ్ గవర్నరుగా శ్రీ ధాదాసాహెబ్ చింతామణిరావు నేను, హరియానా గవర్నరుగా శ్రీ వీరేంద్ర నారాయణ్ శుక్లను రాష్ట్రపతి ఉపసమితులైనారు

ఈ ఎనిమిదిమందిని రాష్ట్రపతి భవన్ నుంచి నేటి సాయంత్రం ఒక ప్రకటన వెలువరించింది.

శ్రీనగర్ అల్లర్లు

మరికొన్ని ప్రాంతాలకు విస్తరణ

శ్రీనగర్, ఆగస్టు 26— నగరంలో అమలులోవున్న కర్ఫ్యూ సడలింపులను తొలగించి ఈరోజుగంటపేపు బయటకు వెళ్ళి అందుకు కాశ్మీర్ పండిట్లను నేటిమధ్యాహ్నం అరెస్టు చేశారు

హిందూ బాలికను అపహరించి, బలవంతంగా పెళ్ళి మతానికి చెందిన వ్యక్తితో వివాహం గావించినందుకు నిరసనగా ఈ ప్రదర్శకులు నేటి మధ్యాహ్నం ఊరేగింపుగా బయలుదేరారు.

నగరంలో నిన్న పోలీసుల ఫైరింగ్ దేవాలయంవద్ద ప్రదర్శకులపై జరిగిన బాష్పవాయు ప్రయోగించినందుకు నిరసనగా నేడు నగరంలో కాశ్మీర్ హిందువులు హర్తాళ్ జరిపారు.

నిన్న, నేడు కూడా ప్రదర్శకులపై లాఠీచార్జి జరిపి, బాష్పవాయువును పోలీసుల ప్రయోగించినందుకు జమ్మూ, నగర జన సంఘం కార్యదర్శి శ్రీ అమరేనాథ్ గుప్తా నేడు తీవ్రంగా విమర్శించారు.

అయితే నగరంలోని నిన్నటి, నేటి అల్లర్లకు జనసంఘం పార్టీ ప్రోద్బలం వున్నదన్న ఆరోపణను అయన ఖండించారు.

నేటి సాయంత్రం అల్లర్లు నగరంలోని మరొక కొత్త ప్రాంతాలకి వ్యాపించాయి.

అల్లరిమూకలు ఒక ఆహార దాన్యాలదుకాణానికి నిప్పుపెట్టారు. ఒక దర్జీషాపును దోచివేశారు.

ఈ ప్రాంతం పోలీస్ లైన్స్‌కు సమీపంలో వున్నది.

శ్రీ మురార్జీ నివాస భవనం ముందు సమితి వలంటీర్ల ధరణ

కాశ్మీర్‌లో శాంతి భద్రతల పరిస్థితిని అదుపులోకితెచ్చే నిమిత్తం వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ హిందూ సంఘర్షణ సమితికి చెందిన 11మంది వలంటీర్లు పూరీ శంకరాచార్య జోతిర్వాదంతో ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నివాసభవనం ముందు నేడు ధరణ ప్రారంభించారు.

పంజాబ్ కాశ్మీరీ పండిట్‌ల సంఘం ఆందోళన

పంజాబ్ కాశ్మీరీపండిట్‌ల అసోసియేషన్ నేడు సమావేశమై శ్రీనగర్ సంఘటనలపై తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేసింది.

జమ్మూ, కాశ్మీర్ విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గం నేడు జరిపిన అత్యవసర సమావేశంలో శ్రీనగర్ సంఘటనలపై ఆందోళన వ్యక్తంచేసింది.

11 లక్షల విలువచేసే విదేశ వస్తువుల స్వాధీనం

బొంబాయి హార్బరుకు దగ్గరలో సముద్రంమీద ఉన్న నౌకలపై కస్టమ్స్ అధికారుల దాడి

బొంబాయి, ఆగస్టు 26— బొంబాయి హార్బర్‌కు సమీపంలోని సముద్రంలో గత 24 గంటలలోను బొంబాయి కస్టమ్స్ అధికారులు కొన్ని విదేశ నౌకలలో సుమారు 11లక్షల రూపాయలు విలువచేసే విదేశ సరకులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 3 లాంచీలు, ఒక పడవ కూడా ఉన్నాయి. ఈ సరకులను ఎక్కువగా ఇతరులకు అమ్మివేయడానికి ఉద్దేశించినట్లు తెలుస్తున్నది.

ఒక్కొక్కటి రెండున్నర లక్షల రూపాయల చొప్పున మూడు నౌకలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నౌకలలో ఉన్న ఏడుగురిని అరెస్టు చేశారు.

ఒక నౌకకు చెందినదిగా వున్నది దాడి జరపడానికి వచ్చిన కస్టమ్స్ అధికారులను నౌక ఎక్కనివ్వకుండా చేయడానికి ప్రయత్నించినప్పుడు కొంత సంఘర్షణ జరిగినట్లు తెలుస్తున్నది. అయితే ఎవరికి గాయాలు తగలలేదు. కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి ముందు నౌకలోని సిబ్బంది కొన్ని సూటిలను సముద్రంలోకి విసిరినట్లు తెలుస్తున్నది.

అరేబియా సింధు శాఖ పోర్టు దుబాయ్ ద్వారా నౌకలను బొంబాయి హార్బర్‌కు చేర్చారు.

చికియాంగ్ రాష్ట్రంలో పోరాటం

మావో వర్గం ఓటమి: 3000 మంది మృతి

హాంకాంగ్, ఆగస్టు 28 — ఈ మాసారంభంలో మావో అనుయాయులకు, వ్యతిరేకులకు మధ్య చికియాంగ్ రాష్ట్రంలో భీకరపోరాటం జరిగినట్లు "ఈ వెనింగ్ పోస్టు" పత్రిక నేడు తెలియచేసింది.

ఈ పోరాటంలో మూడు వేల మంది మరణించినారని, వారు మంది గాయపడినారని. వాల్పువేల ఇళ్ళు తగలబెట్టారని వాల్‌పోస్టర్లలో పేర్కొన్నట్టు తూర్పు తీర రాష్ట్రంనుంచి వచ్చిన ప్రయాణీకులు తెలియజేశారు.

అక్కడ అల్లర్లను అదుపులో పెట్టడానికి ఆగస్టు ఎనిమిదిన కేంద్ర ప్రభుత్వంకి రెండు డివిజన్ సైన్యాన్ని పంపిన్న వారు తెలియజేశారు.

మావో వ్యతిరేకవర్గంవారు మావో వర్గాన్ని ఓడించి, తమపాలి కార్యాలయాలను, బ్యారక్కులను, దుకాణాలను లూటీచేసి వాటికి నిప్పుపెట్టినట్లు తెలియజేశారు.

ఇండియాలో మావో సిద్ధాంతాల ప్రచారం

చైనా దౌత్యోద్యోగుల చర్యలపై పీకింగ్ చార్జిడి అఫేర్స్‌కు విదేశాంగశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

ఇండియాలో మావో సిద్ధాంతాలను ప్రచారంచేసే హక్కు చైనా చార్జిడి అఫేర్స్‌కు లేదని విదేశాంగ శాఖ నేడు స్పష్టం చేసింది.

కొంత కాలం క్రితం పాలం విమానాశ్రయంలో కరాచీనుంచి వచ్చిన చైనా దౌత్యోద్యోగుల నుంచి కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకొన్న చైనా సాహిత్యాన్ని విడుదల చేయడంలో "జాప్యం" చేసినందుకు వివరణ తెలియజేయడానికి చైనా చార్జిడి అఫేర్స్, భారత విదేశాంగ శాఖలో చైనా విభాగం డైరెక్టర్ శ్రీ ఎ. కె. దామోదరన్‌ను కలుసు కున్నప్పుడు ఈ హెచ్చరిక చేశారు.

చైనా దౌత్యోద్యోగి వితండ వాదం

మావో సిద్ధాంతాలను ఇతర దేశాలలో ప్రచారం చేసుకొనే "పవిత్ర హక్కు" చైనీయులకు కలదని చైనా దౌత్యోద్యోగి చెప్పారు.

చార్జిడి అఫేర్స్ విరసనను విదేశాంగశాఖ ఉద్యోగి త్రోసిపుచ్చుతూ మావో సిద్ధాంతాలను ఇండియాలో ప్రచారం చేయడానికి ఎటి హక్కులేదని స్పష్టం చేశారు.

చైనా ఉద్యోగులనుంచి స్వాధీనం చేసుకొన్న గ్రంథాలు భారతీయ భాషలలో వున్నవి.

కొడైకెనాల్‌లో ప్రధాని ఇందిర

కొడైకెనాల్, ఆగస్టు 26 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు అగళ్ళ ఎరిపోదన గ్రామం సందర్శించారు. అక్కడి 45 నిమిషాలపాటు గడిపారు. బోట్ క్లబ్‌ను కూడా ఆమె సందర్శించారు. బోట్‌లో 20 నిమిషాలసేపు ప్రధాని విహరించారు.

నేటి ఉదయం 11 గంటలకు బ్రియాంత్ పార్కును ప్రధాని సందర్శించారు. పార్కులో కొంతసేపు గడిపిన పిమ్మట కోహినూర్ బంగాళాకు శ్రీమతి ఇందిర తిరిగివచ్చారు.

కేంద్ర మాజీ ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. జి. కడితపతి యస్‌లు నేటి ఉదయం ప్రధాని ఇందిరను కలుసుకొన్నారు.

నేటి సాయంత్రం కొడైకెనాల్ సరిహద్దు ప్రాంతంలోని గిరిజన గ్రామాన్ని శ్రీమతి ఇందిర సందర్శించారు. గిరిజన ప్రజలు ప్రధాని దర్శనం బాయిద్యాలతో మ, కొమ్ము బూరలతోనూ మనస్వాగతం చెప్పారు.

ప్రధాని ఇందిర మణిపూర్ సందర్శన

ఇంఫాల్, ఆగస్టు 26— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అక్టోబర్ ఆరవతారీఖులో గాని, నవంబర్ మాసారంభంలోగాని మణిపూర్ సందర్శిస్తారు.

కేంద్రమంత్రి శ్రీ జగజీవన్‌రాం అక్టోబర్‌లో ఆ ప్రాంతం సందర్శించవచ్చు.

కొండ చరియలు కూలి 15 మంది మృతి

బట్టుడా, ఆగస్టు 26— కాప్లే ఇంగ్ జిల్లా నాబాలాంగ్ గ్రామప్రాంతంలో కొండ చరియలు కూలి నదరంవల్ల పదిహేనుమంది దవిలోయారని తెలుస్తున్నది. కొండ చరియలు కూలినపిన ప్రదేశంనుంచి 20 కిటుంబాలు రక్షిత ప్రాంతాలకు చేర్చబడినాయి.

అమెరికాలో శ్రీ దేశాయ్ పర్యటన

జాన్సన్, డీన్‌రస్క్‌లతో చర్చలు జరిపగలరట

న్యూఢిల్లీ, ఆగస్టు 26— ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ సెప్టెంబర్ 11 నుంచి 15 వ తేదీవరకు అమెరికాలో పర్యటిస్తారు. ఈ సందర్భంలో ఆయన అమెరికా ప్రభుత్వ నాయకులతోను, ప్రముఖ వ్యాపారవేత్తలతోను, వ్యాపారులతోను చర్చలు జరుపుతారు.

సెప్టెంబర్ 6 వ తేదీన లండన్ చేరుకుని వెళ్ళి, సెప్టెంబర్ నడవ తేదీన వాషింగ్టన్ చేరుకుంటారు.

అనంతరం అక్కడ ప్రెసిడెంట్ జాన్సన్‌తోను, విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, రక్షణ మంత్రి రాబర్ట్ మెక్ నమారాలతో చర్చలు జరుపుతారు.

14 15 తేదీలలో శ్రీ దేశాయ్ న్యూయార్క్‌లో వుంటారు. అక్కడి ఆయన వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరుపుతారు

విజయవాడలో త్వరలో జంతు ప్రదర్శనశాల

రు. 4 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్టు కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 26—

నాలుగు లక్షల రూపాయలతో విజయవాడలో జంతు ప్రదర్శనశాలను త్వరలో ఏర్పాటుచేయనున్నట్టు కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్ రావు నేడు ఇక్కడి వెల్లడించారు.

నాలుగు సంవత్సరాల కాలంలో జంతు పరిశోధనల నిర్మాణం పూర్తి కాగలదని డాక్టర్ రావు తెలిపారు.

25 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ రాఘవులు సభలో చెప్పినట్టు కేంద్ర మంత్రి వెల్లడించారు.

శ్రీ శేషయ్యపేట బాపయ్య ఇంగ్లీషు మీడియం స్కూలు భవనానికి నేటి నాయకత్వ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ప్రారంభోత్సవం చేశారు. సమావేశమునకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్. రావు అధ్యక్షత వహించారు.

కాసేపు మంత్రి శ్రీ టి. రాఘవ దాస్ కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడిని పరిచయం చేశారు.

స్కూలు కార్యదర్శి శ్రీ శేషగిరి వెంకటేశ్వర్లు అతిథులకు స్వాగతం చెప్పిన అనంతరం నివేదికను సమర్పించారు

భవన నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వగా యిన శ్రీ శేషగిరి బాపయ్య దాతృత్వాన్ని కొనియాడి అయనను స్కూల్ ట్రస్టు సభ్యులు సన్మానించారు.

విద్యామంత్రి ప్రసంగం

రాష్ట్రమంత్రి శ్రీ రాఘవులు భవన ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తా 150 కోట్ల రూపాయలు వివిధ ఎద్దులక్రింద వ్యయంచేస్తోందని, అందులో 40 కోట్ల రూపాయలు విద్యా విస్తరణకు కేటాయించిందని అయన పేర్కొన్నారు.

విద్యాభివృద్ధికి పాటిస్తా పగటున విద్యార్థికి 12 రూపాయలు ఖర్చుపెడుతోందని ఈ ఖర్చు విదేశాలతో పోలిస్తూ చాల అతక్కువ వేనని అయన అన్నారు.

అమెరికాలో విద్యార్థికి పగటున 357 రూపాయలు, జపాన్‌లో 217 రూపాయలు విద్యాభ్యాసానికి వినియోగించడం జరుగుతోందని అయన తెలియచేశారు.

అన్ని దానాలలో విద్యాదానం ఈ రోజులలో సమధికమైనదని, జాతి అభివృద్ధికి దక్కనివి పునాదులువేసి దాని భాగ్యోదయానికి రూపురేఖలు తీర్చిదిద్దేది వుండగలదని మంత్రి పేర్కొన్నారు

ఇంగ్లీషు మీడియం పాఠశాలలపై అనేక విమర్శలు వస్తున్నాయని, అ భాషపై ద్వేషం తగదని, అది అనువందాన భాషగా వుండతగినదని అయన తెలియచేశారు

డాక్టర్ కె.ఎల్. రావు ప్రసంగిస్తూ రాష్ట్రాల మధ్య హిందీ అనువందాన భాషగా వుండాలని, ప్రసంతంలో ఆంగ్ల భాష అనువందాన భాషగా వుండడం చాల అవసరమని. ఆ భాషను అందరూ నేర్చుకొనాలని అయన పేర్కొన్నారు

శ్రీయుతులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి టి రామచంద్రావ్, గుడిపాడ వీరరాజు, గుండా మోహనరావు సత్యతులు ప్రసంగించారు.

విజయవాడలో ప్రభుత్వోద్యోగుల ఉరేగింపు

విజయవాడ, ఆగస్టు 26— విజయవాడలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఇటీవల సమావేశమై కేంద్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయంగా యివ్వవలసిన కరువుభత్యము ఇవ్వుటకు మానుకున్న విధివ్యతిరేకముగా సెప్టెంబరు 11 వ తేదీన లాంఛనప్రాయంగా పమ్మె జరుపుటకు ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.

నేటి సాయంత్రం పదిన్నర గంటలకు ప్రభుత్వోద్యోగులందరూ పెంపీకులగుండా వూరేగారు. అనంతరం జరిగిన సభ జరిగింది.

ఉపాధ్యాయులకు యు.జి.సి. స్కేల్స్ అమలుచేసే సమస్య

పరిశీలనకు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ హామీ

విశాఖపట్నం, ఆగస్టు 26— దక్షిణ ప్రాంతీయ వేతనాలను ఉపాధ్యాయులకు వర్తింపజేసేవిషయంలో కొత్తవరతలుపడించకుండా ఆ జీతాలను టీచర్లకు లభ్యం చేయాలనీ, తెలుగులో ఒక సివియర్ లెక్చరర్ పదవిని ఆంధ్ర స్త్రీ విద్యాలయ అసిబంధకాలాల సంఘానికు చెందిన 70 మంది ప్రతినిధులు కార్యాదరణ సంఘం సభ్యులు విన్న ఆంధ్ర యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ శ్రీ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారని కోరారు.

పిజికర్ లైబ్రేరియన్లకు, అసిస్టెంట్ పిజికర్ లైబ్రేరియన్లకు, అసిస్టెంట్ లైబ్రేరియన్లకు కూడా కొత్త స్కేల్స్‌ను అమలు చేయాలని విజ్ఞప్తిచేస్తూ, వారు విన్న శ్రీ అయ్యంగార్‌కి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

వచ్చే నెలలో జరుగనున్న మూడు యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఈ మెమొరాండాన్ని పరిశీలనకు సమర్పించగలనని శ్రీ అయ్యంగార్ వారికి హామీ ఇచ్చారు.

సంఘం అధ్యక్షురు శ్రీ లక్ష్మీకాంతరావు. కార్యదర్శి శ్రీ మాడిశ్యారావు, శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం వైస్‌ఛాన్సలర్‌కు ఈ మెమొరాండాన్ని సమర్పించారు.

సెప్టెంబర్ 2, 3 4 తేదీలలో హైదరాబాదులో కేంద్ర విద్యామంత్రిని, రాష్ట్ర విద్యా మంత్రిని, విద్యాశాఖ కార్యదర్శిని, యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్లను కలుసుకొనేందుకు ఒక రాయబారవర్గాన్ని పంపాలని ఈ ప్రతినిధులు తమవాతనసమావేశమై నిర్ణయించారు.

పార్వతీపురంలో భాగవతారుకు సన్మానం

పార్వతీపురం, ఆగస్టు 27 — ఇటీవల ఇక్కడి దేవాంగులవారి వీధిలో శ్రీ బళ్ళ బసవరెడ్డి భాగవతారి శిష్యులు శ్రీ ఎ. గంగాధర భాగవతారుకు వజ్రోత్సవ సింహాసనాలతో మంటపాలంకరణం బహూకరించి, ఘనసన్మానం జరిపారు.

సాయంత్రం సన్మానితుని ఊరేగించారు. సభకు శ్రీ ద్విపేడుల సత్యనారాయణ అధ్యక్షత వహించారు శ్రీ వేమకోటి వీరభద్రం, శ్రీ సరిపల్లి సుబ్బారావు వేదవతనం కావించారు

శ్రీ అదిపిల్ల నారాయణదాసు శిష్యులు, పల్లపాటి నరసింహ భాగవతార్, గంగాధర భాగవతార్‌కు సువర్ణ కంకణం బహూకరించారు శ్రీరామలింగ వృందం అధ్యక్షులు శ్రీ గంటా వీరభద్ర, శ్రీ గంగాధర భాగవతార్‌కు హస్తపుటి యంత్రం బహూకరించారు

సభలో శ్రీయుతులు అర్థల అప్పారావు, అర్యపోమయాజుల ఉమామహేశ్వరరావు కె హనుమదేవరావు, కోడిదాసు సూర్యనారాయణ శ్రీ దాసు కళ్యాణరావు పాల్గొన్నారు.

రాత్రికి సన్మానితులు హరికథాగానం జరిపారు.

పాకిస్తాన్ - నేపాల్ వ్యాపారం

బట్టుడా, ఆగస్టు 27— 1962 నుంచి ఇప్పటి వరకు పాకిస్తాన్ నేపాల్ దేశాల మధ్య రు 11 లక్షల వ్యాపారం జరిగింది. పాకిస్తాన్ నుంచి నేపాల్ కొమ్మిది లక్షల రూపాయల సరకులను తెప్పించుకొన్నది. నేపాల్ నుంచి రెండు లక్షల సరకులు పాకిస్తాన్‌కు ఎగుమతి అయినవి.

పట్టణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు

కేంద్ర గృహనిర్మాణ శాఖ డిప్యూటీ మంత్రి వివరణ

పూనా, ఆగస్టు 28—నగరాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం రాష్ట్రాలకు నాలుగవ ప్రణాళికలో తక్కిన మూడు సంవత్సరాలలో అధికంగా పనులు కేటాయించవలసిందిగా ఆయాదాలను కేంద్రహౌసింగ్ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్ నేడు వెలిబుచ్చారు.

అత్యవసర పరిస్థితివల్లను, లోటు బడ్జెటువల్లను నిధులు తగ్గవలసిన అత్యావశ్యకత వల్లను నాలుగవ ప్రణాళిక మొదట రెండు సంవత్సరాల కాలంలో తగినన్ని నిధులను కేంద్రం లక్ష్యం చేయలేక పోయినదని అయన తెలియజేశారు.

పూనా మెట్రోపాలిటన్ రీజనల్ ప్లానింగ్ బోర్డు ప్రాంతీయోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ ఇక్బాల్‌సింగ్ పైవిధంగా అన్నారు. రాష్ట్ర పట్టణ ప్రాంతాలఅభివృద్ధి మంత్రి శ్రీ పి. జి. కేలే ఈ బోర్డుకు ప్రారంభోత్సవం చేశారు.

సహకార రంగంలో ఎరువుల ఫ్యాక్టరీ

90 కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్నట్టు కేంద్రమంత్రి శ్రీ గురుపాదస్వామి వెల్లడి

మద్రాసు, ఆగస్టు 28— సహకార రంగంలో 90 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ పేట మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నే దిక్కడ పత్రికలవారితో చెప్పారు.

దేశంలో సహకార రంగంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడం ఇదే ప్రథమం. ఈ ఫ్యాక్టరీని అమెరికా కొవరేటివ్ సహకారంతో నెలకొల్ప నున్నట్టు శ్రీ గురుపాదస్వామి తెలియచేశారు.

ఈ ఫ్యాక్టరీని ఎక్కడ నెలకొల్పాలన్న అవిషయమై ఇంకా ఎట్టి నిర్ణయం రగలేదని అయన అన్నారు.

ఈ ఏడాది పంటల పరిస్థితిని గురించి చెప్తూ ఈ ఏడాది వ్యవసాయోత్పత్తులు 900 నుంచి 950 లక్షల టన్నులవరకు వుండగలదని అంచనావేసినట్టు అయన తెలియచేశారు.

విదేశాల నుంచి ఎరువుల దిగుమతి కొనసాగగలదని. ఈ దిగుమతిని 1971 లో నిలిపివేయాలని భావిస్తున్నామని అయనఅన్నారు.

పశుల కొరతవల్ల రైతులు బాధ పడకుండా దూడలనిచ్చే సహకార సంఘాలకు ఇచ్చే 400 కోట్ల రూపాయలు గాక దీర్ఘకాలిక ఋణాలివ్వడానికి సహకార భూమి అభివృద్ధి బ్యాంకులకు 65 కోట్ల రూపాయలు ఇస్తున్నట్టు శ్రీ గురుపాదస్వామి తెలియజేశారు.

తిరుమలగిరివద్ద బాలిక శవం

హత్యచేయబడినట్టు అనుమానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— అవమానానికి గురియై గొంతు నొలిమి చంపబడిన 15 సంవత్సరాల బాలిక మృతదేహం ఉప్పల్ నేటి ఉదయం తిరుమలగిరి ప్రాంతంలో ఒక పాడుపడ్డ బావిలో కనుగొన్నారు.

ఒక యయిపేట్ కంపెనీలో కావలాదారుగా పనిచేస్తున్న శ్రీ టి. మునుస్వామి అనునతని కూతురు

పశ్చిమ జర్మనీ అభివృద్ధి బ్యాంకి ప్రతినిధివర్గం

రాజమండ్రి రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 27— పశ్చిమ జర్మనీ అభివృద్ధి బ్యాంకికి చెందిన ముగ్గురు వ్యక్తుల ప్రతినిధి వర్గం విజయవాడ మీదుగా నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

పశ్చిమ జర్మనీ అభివృద్ధి బ్యాంకి ప్రతినిధివర్గంలోని వారిలో డాక్టర్ ఒట్టో కర్, హెన్‌కార్లో, ఎ. కెర్న్, డాక్టర్ కె. పి. కరంపే ఈ ప్రతినిధివర్గం వారిచేత రైల్వే బోగీలోని రైల్వే పాసింగ్ డైరెక్టర్ శ్రీ పమ్, శ్రీనివాసన్, చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. ఎ. రాధాకృష్ణ పాల్గొన్నారు.

కాపుల ప్రత్యేకం వసతులు, రెండవ రైలు బిడ్డ నిర్మాణం వసతులను ప్రతినిధి వర్గంవారు అధ్యయనం చేశారు.

జర్మనీ ఇస్తున్న 2.8 కోటి రూపాయల ఋణంలోను ఎనిమిదిలక్షల మిగిలిన రూపాయలను ఇక్కడి ఎయిర్‌లక్ పరిశ్రమలను కొనుగోలు చేయడానికి వినియోగిస్తారని చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. ఎ. రావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

"అభినవ సహదేవ"
డా॥ యేకెళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పక్షవైద్య చింతామణి
600 పేజీలు : వెల : రు. 12 ఉ.
పక్షుల పాలిట కల్పవృక్షము.
పక్షవ్యాధులకు అమోఘ కాల మందులు మా వద్ద దొరుకును.
కోళ్ళ పరిశ్రమ : వెల : రు. 3.00
శ్రీరోజన్ పాలజత్తి తిత్తి పొయ్యరు. 3.00
సహదేవ పక్షవైద్య ఫార్మసీ,
మారేపల్లి, తెనాలి.

ఆంధ్ర ప్రజల పిలుపు నందుకొని
పర్యటన కార్యక్రమము
మీజబ్బులన్నింటికి
ఓషధాలు వెంటిట
దుర్గాదత్త
శర్మ
వైద్య వాచస్పతిని
సంప్రదించండి
హైదరాబాద్ : 1. 2 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00. సా॥ 4.00 నుండి రా॥ 7.00) తాజమహల్ హోటల్, కింగ్ కోఠి రోడ్డు, ఫోన్: 35591.
వరంగల్ : 3 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00 సా॥ 4 నుండి రా॥ 7.00) హోటల్ వసంతరాజ్, టౌరింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్ రోడ్, ఫోన్ 282
ఖమ్మం : 4 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 4, మైసూర్ కేఫ్, బస్‌స్టాండు వద్ద, ఫోన్: 166
ఏలూరు : 5 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00, వసంత మహాలక్ష్మి, ఫోన్: 90. ఎ.
కాకినాడ : 6 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 6.00) మోడర్న్ కేఫ్ లాడ్జి ఎలక్ట్రిక్ విధి, ఫోన్: 261.
విశాఖపట్నం : 7 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00. సా॥ 4.00 నుండి రా॥ 7.00) ఇండియన్ శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్, ఫోన్: 181.
ఒంగోలు : 12 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00) హోటల్ అశోకా, జి. టి. రోడ్, ఫోన్: 171.
నెల్లూరు : 13 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00), శ్రీ కోమలా లాడ్జి (కెవి. బ్యాంకింగ్ కార్పొరేషన్ బిల్డింగ్ తెడుకుంటా ఫోన్: 376
తిరుపతి : 14 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00) బాలాజీ లాడ్జి, ఫోన్: 4.
మదనపల్లి : 15 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00), అశోకా హోటల్.
కడిరి : 16 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00) జయరామ్ విలాస్, పి. ఓ. రోడ్.
చిత్తూరు : 17 పెట్టెందరు (ఉ॥ 7.30 నుండి సా॥ 6.00). కాంతి విహార్, లాడ్జింగ్ హౌస్, హైరోడ్, ఫోన్: 242.
వీరు దీనం కూడా అలస్యముకాకుండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు. ఈ కార్యక్రమం గుర్తుంచుకొని వారిగొప్ప వైద్యసలహా పొందండి.
గుండె జబ్బులు • భగందరము • కీళ్ళ నొప్పులు • నరముల దౌర్బల్యము • మూర్ఛ • తెల్లబట్టము • దీర్ఘకాలపు వ్యాధులు • అతి మూత్రము • మూలవ్యాధులు • విషరక్త మలము • శోకతుల్లు సంబంధవ్యాధులకు ఇతర రకములైన అనేక వివరణలకు :
KALPA PHARMACY,
NAVRATNA CHOWK,
JULLUNDUR CITY, Punjab.
KP-NP 12.

అఖిల భారతీయ భావసార్ మీరతియ మహా పరిషత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఆంధ్ర శ్రీ జి. వెంకటేశ్వరరావు

"బ్లీడింగ్ మద్రాసు"

లీప్‌జిగ్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన

విజయవాడ, ఆగస్టు 27— వచ్చే నెల మూడవ తేదీనుంచి తొమ్మిదవ తేదివరకు జర్మనీలో జరిగే ప్రసిద్ధ లీప్‌జిగ్ వస్త్ర ప్రదర్శనలో "బ్లీడింగ్ మద్రాసు" ను ప్రదర్శించడం జరుగుతుంది.

లీప్‌జిగ్ ప్రదర్శన దక్షిణ భారతదేశంలో గౌరవ ప్రతినిధి శ్రీ జి. కాట్రగడ్డ నేతృత్వంలో ఎనిమిదిమంది "బ్లీడింగ్ మద్రాసు" రకం చేసిన వస్త్రాలను విదేశాలలో గిరాకీని పెంచడానికి మద్రాసులోని హోల్‌సేల్ డ్రాపు హౌస్ వారు చొరవతో కృషి చేస్తున్నారని అన్నారు.

"బ్లీడింగ్ మద్రాసు"రకం చేసిన వస్త్రాలకు పశ్చిమదేశాలలో ఇటీవల గిరాకీపడిపోయింది. కొన్ని లక్షలరూపాయల విలువగల వస్త్రాలు ఆంధ్రలో కూడా ఉన్నప్పుడు ఇటీవల చేసిన పరిశ్రమకు చెందిన శ్రీ ఎండ్ల సత్యయ్య ఎకటి దాసు.

దాదాపు 40 భారతీయ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు తమ ఉత్పత్తులను లీప్‌జిగ్‌కు ప్రదర్శిస్తున్నట్టు శ్రీ కాట్రగడ్డ తెలిపారు.

అమెరికా, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా మున్నగు 50 దేశాలు పాల్గొనే లీప్‌జిగ్ ప్రదర్శనలో అధికమ పరిశ్రమలు, రూపకల్పనలు యంత్రాలను ప్రదర్శనంగా ప్రదర్శిస్తారని అయన తెలిపారు.

అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి పాశ్చాత్య దేశాల మధ్య లీప్‌జిగ్ ప్రదర్శన "వారధి" వంటిదని అయన అభివర్ణించారు.

శ్రీనివాసపురం కవిసోదరులకు ఛత్రూరులో సన్మానం

చిత్తూరు, ఆగస్టు 27— కేంద్ర గ్రంథాలయంలో ఇటీవల విద్యానగర నవలా మాలిక రచయితలు శ్రీనివాసపురం సోదర కవి వందకమునకు సన్మానం జరిగింది. సభకు శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు.

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ దువ్వూరు చెంచుకృష్ణారెడ్డి వ్యాఖ్యానం చదివారు. కార్యదర్శి శ్రీ చెరుకు పురుషోత్తం రచయితలను సన్మానించారు. "విజయనగర సామ్రాజ్యం - దార్శనికత్వక అంశాలు" గురించి రచయితలు ఉపన్యసించారు.

శ్రీయుతులు గాదేపల్లి శుభ్రేశ్వరరావు, మేడవరం వేంకటనారాయణకవి మధురాంతకం రోరస్వామి సన్మానితులు రచనలను గురించి మాట్లాడారు. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ సెక్రటరీ శ్రీ నీ పురుషోత్తం వందన సమర్పణం చేశారు.

పాలకొల్లులో నాటక కళా సంస్థ

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఆగస్టు 27 — ఇటీవల ఇక్కడి మిత్రబృందం సరస్వతీ సమాజం శ్రీ కొండపల్లి వెంకట రాధాకృష్ణ గుప్త అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

గౌరవ అధ్యక్షులు: శ్రీ అడ్డేపల్లి రామప్రసాద్, అధ్యక్షులు: శ్రీ సోలంకి సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జైన్ లాల్ మోహతా, గుత్తికొండ వీరభద్రం, కొండపల్లి వెంకట రాధాకృష్ణ, గుప్త కార్యదర్శి: శ్రీ అగ్గిరాల జగన్ మోహన్, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు దేవరకొండ అప్పిచెట్టి రామమూర్తి, అలవాటి రామకోటయ్య, చుండూరి వెంకట రామిరెడ్డి, గమిని మాణిక్యాలరావు, కోశాధికారి: శ్రీ కోటగిరి రామప్రభాకరం, ఆడిటర్: శ్రీ కొండపల్లి వెంకటమోహనాచార్యులు.

సభ్యులు: శ్రీయుతులు తుమ్మలపల్లి సూర్యనారాయణమూర్తి, రావూరి నాగభూషణం, మామిడి కృష్ణ ఏనాదీ, కంచర్ల సత్యనారాయణమూర్తి, సున్న సత్యనారాయణమూర్తి, బోసగిరి రామలింగేశ్వరనాయుడు, కొండపల్లి వెంకటరత్నం, యెక్కిశెట్టి సుబ్బారావు, రేపాక వాగేశ్వరరావు, బండారు కిరణ్బాబ్రహ్మణ్యం, మామిడి మల్లికార్జునరావు, కోటగిరి సత్యనారాయణ, ఎం. వి. రమణరావు.

వచ్చే నవంబరు 26 వ తేదీ నుండి మిత్రబృందం 12 వ వార్షిక వాలీబాలు టోర్నమెంటు పోటీలను నిర్వహించడానికి నిర్ణయించారు. పోటీలలో పాల్గొనే సమాజాలవారు నిర్ణీత దరఖాస్తులను వచ్చే నెల 30 వ తేదీలోగా చేరేట్టు కార్యదర్శి పేర పంపవచ్చు.

నరసరావుపేట వస్త్ర వర్తకుల సంఘం ఎన్నికలు

నరసరావుపేట, ఆగస్టు 27—స్థానిక కార్ మర్చంట్స్ అసోసియేషన్ వారు ఇటీవల సమావేశమై రీజియన్ కమిటీకి రు 116లు విరాళం వసూలు తీర్మానించారు. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా తమ సంస్థకు ఎన్నుకున్నారు:

శ్రీ కాకరపర్తి నివాస కోటయ్య-అధ్యక్షులు, శ్రీ వడ్డీ సుబ్బారావు - ఉపాధ్యక్షులు, శ్రీ కూచిపెట్టి వెంకటగుర్నాథం-కార్యదర్శి, శ్రీ చిలకల అప్పారావు-సహాయ కార్యదర్శి, శ్రీ దివ్వెల అనంతరావు - కోశాధికారి, సభ్యులు: శ్రీయుతులు కాకుమాను వెంకట సత్యనారాయణ, కూచిపెట్టి కోటేశ్వరరావు, తనమరపూడి పూర్ణచంద్రరావు, యక్కల కృష్ణమూర్తి పులిగొండ వెంకటపుల్లారావు, కొప్పరపూరి గోపాలకృష్ణమూర్తి.

విజయవాడ, ఆగస్టు 27— వచ్చే నెల గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా చెరుకు గమిమ అగ్రహారం మాజీ సర్పంచి యతి బోర్డు అధ్యక్షులు శ్రీ కప్పగంతుల లక్ష్మీనారాయణ భార్య శ్రీమతి రాజేశ్వరమ్మ ఈ నెల 19వ తేదీన మరణించారు. ఆమెకు భర్త, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

ఆకాశవాణి

మంగళవారం, ఆగస్ట్ 29

విజయవాడ

357.1 మీ 840 కిలోసై

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లములో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారరలు. 6.55 విరామ సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పి. పద్మావతి శేషగిరిరావు. 8.00 ఆంగ్లములో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 పవిత్రా బాజీ. 1.30 ఆంగ్లములో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం, పురాణ కాలక్షేపం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్యబృందం. 6.25 ప్రకటనలు. 6.30 పంట సీమలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ వలె. 7.30 రేడియో వార్తా వాహిని. 7.45 చిత్తరంగిణి - సినీ సంగీతం. 8.00 ఉభయ కుశలోపరి. శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8.30 రేపటి నుంచి రేడియో. 8.40 ప్రాదేశిక మగిసంగీత్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 ఆంగ్లములో వార్తలు. 10.45 జన గణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుంగళధ్వని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పిఠాపురం వలె. 7.45 మగసంగీత్. 8.00 ఆంగ్లములో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వనితా వాణి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్ర సీమ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడ వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు విరామ సంగీతం. 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వెలుగు బాట. 7.30 రేడియో వార్తావాహిని. 7.45 సనాతనభారతము-సామాన్యపౌరుడు-ప్రసంగం. 8.00 మీరు కోరిన పాటలు. 8.30 రేడియో న్యూస్ రీల్. 8.40 డి. మల్లికార్జున శర్మ. 9.00 ఆంగ్లములో వార్తలు. 10.30 ఆంగ్లములో వార్తలు. 10.40 వాతావరణ మూచన. జనగణమన. వసారా సమాప్తి.

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 మోముతాయ్ కుడ్లీకర్. 3.30 వి. ఆర్. బజ్వాలె ఖయాల్ 10.00 జనగణమన. ప్రసార సమాప్తి

మద్రాస్ - ఎ

416.7 మీ (7.20 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుంగళగానం. 6.40 విరామ సంగీతం. 6.45 సంగీతామృతం. 6.30 సంగీతమంజరి. 10.30 మధురగీతం. మ॥ 1.00 కార్మికుల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. సా॥ 6.00 విరామసంగీతం. 6.15 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 10.30 చిత్రగానం. 11.30 హిందూస్థానీ సంగీతం. 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.1 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాస్ ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత సుధారి. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.15 విరామ సంగీతం. 6.20 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు. 6.45 వాద్యసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

తిరుమల బస్సుస్టాండులో కంపార్టుమెంటులు నిండిపోగా, మండు ఎండలో బస్సులకోసం వేచిఉన్న యాత్రికులు. (తిరుపతి యాత్రికుల సాధక బాధకాలను గురించిన ఒక ప్రత్యేక వ్యాసం నిన్నటి "ఆంధ్రజ్యోతి" సంచికలో వెలువడింది.)

"పొదుపుకోసం ఉన్నతోద్యోగులను తొలగించండి"

-మంత్రికి తుని ఛైర్మన్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, ఆగస్టు 27— పొదుపు కోసం ప్రభుత్వం తలపెట్టిన పదిశాతం తగ్గింపు, తక్కువ జీతం పొందుతున్న కార్మికులపై పడుతుందని, కార్మికులకు వర్తింపచేసే బదులు మునిసిపల్ మేనేజరును, కార్యదర్శిని తొలగిస్తే ఆర్థికంగా కలిసి వస్తుందని 21 వ తేదీన ఇక్కడ జరిగిన పట్టణ మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ డి. వి. కె. సూర్యారావు మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి సూచించారు.

తక్కువ ఉన్నతోద్యోగులు లేనందువల్ల ఏ పని జరుగుటలేదనీ, కార్మికులను తగ్గించడంవల్ల ఎక్కువ డబ్బు అదాయం కాకపోవడం అలవాటుంది. ప్రజారోగ్యానికి లంగం వాటిలుతుందని అయన విజ్ఞప్తి చేశారు.

కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీలను పదిశాతం కోత పథకాన్ని అవలు అనులువరక వద్దని శ్రీ సూర్యారావు అభ్యర్థించారు.

పట్టణ కాంగ్రెస్ సభ్యులు శ్రీ యాళ్ళ సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. కిర్లంపూడి పురిమిల్స్ ఏర్పాటు, కార్మికుల సంక్షేమ తుని శ్రీ దామెర మాధవరావు మంత్రికి నాలుగవ్రతం సమర్పించారు. కార్యదర్శి శ్రీ ఉప్పులూరి సుబ్బారావు నివేదిక సమర్పించారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ చెరుకువాడ వెంకటరత్నం మంత్రికి స్వాగతం పలికారు. మంత్రి ఉదితరితిని ప్రసంగించారు.

నెల్లిమర్ల

నెల్లిమర్ల, ఆగస్టు 27— శ్రీ వేడుల జగన్నాథరావు అధ్యక్షతన 22 వ తేదీన ఆంధ్రప్రదేశ్ జాట్ కార్మిక సభ సందర్భంగా ఇక్కడ బహిరంగ సభ జరిగింది. మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని కార్మికులు పెద్ద ఎత్తున ఊరేగించారు. సభలో శ్రీయుతులు రత్నా నరసింహారావు జి. కాశేశ్వరరావు, మొదిలి సత్యం, మహంతి మల్లయ్య, అన్నాజీరావు, ఎస్. అప్పలస్వామి, ఎన్. అప్పారావు, వి. అప్పలనరసయ్య ప్రభృతులు ప్రసంగించారు.

మహాసభలో "జాట్ ప్రేడింగ్ కార్పొరేషన్"ను నెలకొల్పవలెనని, పేదల రకం వారలో ఉత్పత్తికి తోడ్పడవలెనని, ఇదివరకే కార్మికులకు కూడా భాయపు పనివారి పొందగాలను కల్పించవలెనని, రెండవ పంచవర్షీయ పథకాన్ని వియమిరచవలెనని, గ్రాట్యూటీ పథకాన్ని అమలుజరిపించవలెనని తీర్మానించారు.

ఈ కింది వారితో ఆంధ్రప్రదేశ్ జాట్ సర్కిల్ ఫెడరేషన్‌ను ఏర్పాటుచేశారు. శ్రీయుతులు వేదుల జగన్నాథరావు అధ్యక్షులు, జి. కాశేశ్వరరావు మొదిలి సత్యం ఉపాధ్యక్షులు, డి. ప్రకాశరావు కోశాధికారి, అన్నాజీరావు ప్రధాన కార్యదర్శి, డి. ఎస్. ప్రకాశరావు సహాయ కార్యదర్శి.

వృత్తి నిర్వహణలో నీతి నిజాయితీలు

రోటేరియన్లకు ముఖ్యమని తునిలో శ్రీ శ్రీపాద కిల్వాడి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, ఆగస్టు 27— రోటేరియన్లు త్రికరణ శుద్ధిగా తమవృత్తి నిర్వహణలో నీతి నిజాయితీలను పరిరక్షించుకోవలెనని మొన్న ఇక్కడి జరిగిన రోటరీ క్లబ్బు సమావేశంలో 315 రోటరీ డిస్ట్రిక్ గవర్నరు శ్రీ శ్రీపాద కిల్వాడి హితవు పలికారు.

సమావేశానికి తుని రోటరీసంస్థ ప్రెసిడెంటు డాక్టరుడల్లా సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు, గవర్నరుగా గవర్నర్ గ్రూపు ప్రతినిధి శ్రీ హనుమంతరావు పరిశీలనం చేశారు.

శ్రీ శ్రీపాద కిల్వాడి తుని రోటరీ సంస్థ బాలా చిన్నదయినప్పటికి హెచ్చు పనికార్యాలను పాటించిన దన్నాడు ఋణగ్రస్తులకు ఋణరోగం విరణ కేంద్రానికి డాక్టరు సుబ్బారాయుడు చేస్తున్న నిస్వార్థసేవలను అయన శ్లాఘించారు. అంతర్జాతీయ నిధికి ఏడువందల రూపాయలు మిచ్చి తుని రోటరీ సంస్థ ఇండియాలో వున్న సంస్థలకంటె ముందంజ వేసినదని అయన ప్రకటించారు.

శ్రీమతి కమలా కిల్వాడి విద్యార్థులకు బహుమతులను పంచారు. శ్రీ హనుమంతరావు విజయనగరం రోటరీసంస్థవారి రెండు పైపైల "సిరంజస్"ను తుని రోటరీసంస్థకు బహుకరించారు. కార్యదర్శి శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు అభివందనలతో సమావేశం ముగిసినది.

విశాఖపట్నం

విశాఖపట్నం, ఆగస్టు 27— స్థానిక జిల్లా పరిషత్ హాల్‌లో రోటరీక్లబ్బు ప్రెసిడెంటు శ్రీ కె. వై. కృష్ణమూర్తి అధ్యక్షతన పర్వసత్య సమావేశం జరిగింది. రోటరీ జిల్లా గవర్నరు శ్రీ శ్రీపాదకిల్వాడి మాట్లాడుతూ, ప్రపంచమంతా రోటరీసంస్థ అమలపరిస్తున్న విద్యార్థి పేవను ప్రతిసత్యుడు పాటించవలెనన్నారు.

ఆంధ్రబ్యాంకి చైర్మన్, జిల్లా మాజీ రోటరీ గవర్నరు శ్రీ కె. ఎస్ దత్తు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. ఎర్రిపాలెం గ్రామాన్ని అదిర్చి వంతెనగా అభివృద్ధి చేయడానికి కొన్ని సమాజ విస్తరణ సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అయ్యా చెప్పారు. రాజీ దుర్గాప్రసాదరావు అనువాదతలో పిల్లలకు కావలసిన అవసరాలను పరిశీలించడం జరిగిందనీ వారికి సహాయంగా పునరావాస కేంద్రాన్ని ఏర్పాటుచేయ సంకల్పించడమని, పిల్లల అవసరాలకి పాలపొడిని అస్ట్రేలియా కంపెనీ స్వచ్ఛంద సరాలుగా ఇచ్చినదని శ్రీ దత్తు వివరించారు.

రోటరీక్లబ్బు డైరక్టరు డాక్టరు ఎం. ఆర్. డీన్ సద్దిలపాలెంలో నూతన కార్యక్రమాలను కల్పించి, ఉచిత విద్య నీటివసతుపాయం లైటులు, పుష్కరమైన భోజనం ఏర్పాటు చేశారు.

శ్రీ పల్లెక్ష్ తంబన్ వందన సమర్పణం చేశారు.

తిరుపతి వేంకట కవుల సాహితీ సేవ

హైదరాబాద్ సభలో ప్రముఖుల వివరణ

హైదరాబాద్, ఆగస్టు 27— "కళాప్రపూర్ణ" శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటరాజు శ్రీ జయంతి ఉత్సవం 21 వ తేదీ సాయంత్రం కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అప్పల సాంబశివరావు అధ్యక్షతన జరిగినది. భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షులు జస్టిస్ సాంబశివరావు మాట్లాడుతూ, సాహిత్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకొచ్చిన చెళ్ళపిళ్ళవారి కవిత్వంలో సంప్రదాయంతోపాటు కవితాసౌరభం, శాంతిప్రవృత్తి, తెలుగుతనం సమగ్రంగా కనిపిస్తుందని, తిరుపతి వేంకట కవుల యుగంలో తెనుగు భాష పునరుజ్జీవనం పొందినదని అన్నారు.

డాక్టరు దివాకర్ల వేంకటావధాని తిరుపతి వేంకటకవుల సాహిత్య ఉద్యమాన్ని మీమాంసించారు. డాక్టరు మి. టి. ఎ. రహమాన్ అధ్యక్షతన తమకు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో కల ఎరితయం, వారి సాహచర్యంలో వి వివిధ సంఘటనలను గురించి చెప్పారు శ్రీ మహాకవి వేంకటేశ్వరరావు విశిష్ట రాజస్థానాలలో చెళ్ళపిళ్ళవారి అవధానాలను వివరించారు. శ్రీ డి. వి. సుబ్రహ్మణ్యం తిరుపతి వేంకట కవుల భారత నాటకాలను గురించి మాట్లాడారు.

విలియం సహాయ కార్యదర్శి శ్రీ జనార్దనరావు కృతజ్ఞతలతో సభ ముగిసినది.

చోడవరం హత్యకేసు

మొదటి నిందితుడు పూచా సుబ్బారావుకు నాలుగేళ్ళు జైలు శిక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చోడవరం, ఆగస్టు 27— చోడవరం హత్యకేసులో మొదటి నిందితుడు పూచా సుబ్బారావుకు నాలుగేళ్ళ కఠిన కారాగార వాసశిక్షను విధిస్తూ కృష్ణశిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి తీర్పు చెప్పారు.

మూడవ నిందితుడు పూచా వెంకటేశ్వరరావుకు మూడునెలల కఠిన కారాగారశిక్ష, నాలుగవ నిందితుడు పూచా గోవిందుకు ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష విధించారు.

రెండవ నిందితుడు పూచా శేషగిరిరావు, నాలుగవ నిందితుడు పూచా సత్యనారాయణ నిర్దోషులని జడ్జి తీర్పుచెప్పారు.

సుబ్బారావుకు చెందిన తూమినుండి ముడుగుపేరుకు విడుదల జేసే పనియైన హతుడు పూచా రంగారావుకు మొదటి నిందితుడు పూచా సుబ్బారావుకు మధ్య తగాదాలు వున్నదని. 67వ సంవత్సరం పీఠవరి రెండవ తేదీన హతుడు, మొదటి నిందితుడు మధ్య ఉదయం తోమిమ్మని ఇంటలకు వెళ్ళాడం జరుగుతదేనదని. మొదటి నిందితుడు శ్రీ పూచా సుబ్బారావు చేసిన గాయాలతో పూచా రంగారావు మరణించాడని ప్రాసిక్యూషన్ వారి కథనం.

అదిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. ఎస్. ప్రకాశరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీ డి. సత్యనారాయణ, శ్రీ కె.వి. సుబ్బారావులు నిందితులకు తరుపున వాదనలు జేశారు.

అమలాపురం కిరాణా, పప్పు వ్యాపారుల సమావేశం

అమలాపురం, ఆగస్టు 27— ఇక్కడి కిరాణా కాట్ జనరల్ మర్చెంట్స్ అసోసియేషన్ సమావేశమై పేడింగ్ కంపెనీలో ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ టి. మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు.

అసోసర్లకు తదితర ఉద్యోగులకు లేగే అ సౌకర్యాలను గణనలోకి తీసుకోకుండా అదివారాన్ని సెలవు దినంగా చేసినందుకు సమావేశం తన సరసనను తెలిపింది.

పామర్రు వారి లేక వారంలోని తదితర రోజులలోనే దుకాణాలను మూసి వేయడానికి వీలుగా నిబంధనలను మార్చవలసిందిగా ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తి చేసింది.

వ్యాపారుల కష్టాలను గురించి ఆయా అతిథులకు విన్నవించడానికి అసోసియేషన్ సెక్రటరీ శ్రీ జి. సూర్యనారాయణకు అధికారమిస్తూ సమావేశం ఒక తీర్మానం చేసింది.

శ్రీ సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నం : శ్రీ వీరాంజనేయస్వామి వారి ఆలయంలో డాక్టరు రాజాబి అధ్యక్షత రామయ్య ఆగ్రహారాదివత్యంలో మొన్న పట్టణ సంస్కార సమ్మేళన పరిషత్ సమావేశం జరిగినది. శ్రీ అనుపోజు లక్ష్మణరావు ప్రార్థన చేశారు. ఆదాయ వ్యయ ఎట్టకను కి జమ్యాది అప్పారావు వివరించారు. ఎన్నికలలో శ్రీ గిడిశాల ఎర్రయ్యాచార్యులు అధ్యక్షులు, శ్రీ పొడుగు విశ్వనాథాచార్యులు ఉపాధ్యక్షులు, శ్రీ అనుపోజు శ్రీహరిరావు కార్యదర్శి, శ్రీ పట్టాభిరాంగ్రాజు సంయుక్త కార్యదర్శి, శ్రీ పొన్నాడ సన్నాదాచార్యులు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

నెల్లూరు : వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘం నూతన కార్యవర్గానికి 28 వ తేదీ సాయంత్రం ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ కె. రామకృష్ణరాజు అధ్యక్షులు, శ్రీ ఎం. వెంకయ్య ఉపాధ్యక్షులు, శ్రీ ఏ. సుధాకరరెడ్డి కార్యదర్శి, శ్రీ డి. సుధాకరరెడ్డి సహాయ కార్యదర్శి. ఎన్నికలకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి నిర్వహించారు.

కాకినాడ : సాహిత్యంపారి అధ్యక్షతన స్థానిక పురమందిరంలో 20వ తేదీన సాహిత్యసభ జరిగింది. శ్రీ అల్లంరాజు సత్యనారాయణరావు అధ్యక్షత వహించిన ఈ సభకు శ్రీ కత్తుల రామారావు ప్రధాన అతిథిగా హాజరయారు. కవి సమ్మేళనంలో శ్రీయుతులు పోలుమంచి సూర్యనారాయణశర్మ, జానకి జాని, జ్ఞానానంద కవి, చైతన్య శేఖరరావు, గుండిపోటి రామకృష్ణరావు, మామిడి సత్యనారాయణ పాల్గొని తమ రచనలు చదివారు. శ్రీ పోలుమంచి అనంతపద్మనాభశాస్త్రి వందనసమర్పణం చేశారు.

నిజామాబాద్ : ఇక్కడి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ పి. సంగమేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. శంకర్, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎన్. రాజయ్య, సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ పి. నరసింగారావు, సహాయ కార్యదర్శి: శ్రీ పి. వి. ఎస్. ప్రకాష్, కోశాధికారి: శ్రీ జగదీశ్వరరెడ్డి.

చేబ్రోలు : తూర్పు గోదావరి జిల్లా చేబ్రోలులో శ్



విజయవాడ ఒక మురికివాడగా తయారైందని కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావుగారు మొన్న విమర్శించారు ఈ విమర్శకు నిదర్శనం ఈ ఫొటోలలో చూడండి : పై చిత్రం : మాచవరంలో ఒకవీథి. మధ్య బొమ్మ : కస్తూరిబాయిపేటలో దృశ్యం. క్రింది బొమ్మ సూర్యారావు పేట పరిస్థితి

సినిమా నటుల కాల్పుల కేసు :

ప్రముఖ ఫిల్ము దర్శకుడు, నిర్మాత పంజు సాక్ష్యం

మద్రాసు, ఆగస్టు 27—శ్రీ ఎం.జి. రామచంద్రన్ ఉన్నత శ్రేణికి చెందిన నటుడని, అయిన్ని కళాకారులం లేని వాడుగా పరిగణించడానికి ఎంత మాత్రం వీలులేదని, నిన్నగా నిర్మాత, దర్శకుడు శ్రీ పంజు సినిమా నటుల కాల్పుల కేసులో 27వ సాక్షిగా మన్న ఇక్కడ చెప్పారు

ఎం.జి.ఆర్ తనకు 1925 నుంచి తెలుసునని. 1947 లో ఆయన "పిచ్చి పుల్లయ్య", "రత్నకుమార్" అనే రెండు చిత్రాలలో చిన్నపాత్రలు దరించాడని శ్రీపంజు అన్నారు.

ఉన్నత శ్రేణి నాయకులంటే తనకు పెద్ద మోజు లేదని శ్రీ పంజు అన్నారు తరువాత క్రాస్ పరీక్షలో 19 2 తర్వాత ఎం. జి ఆర్. ఉత్తమశ్రేణి నటుడు అయిన తరువాత ఆయన నటించే చిత్రాలకి దర్శకత్వం వహించాలని కోరుకున్నానని శ్రీ పంజు చెప్పారు

ప్రశ్న : ఈ విషయంలో మీరు పెద్దగా కుతూహలపడ్డారా ?

జవాబు : కుతూహలం పడ్డాను. కాని పెద్ద కుతూహలం మాత్రం పడలేదు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గోపాల కృష్ణన్ తనను పరీక్ష చేసినప్పుడు 1936 నుంచి శ్రీ వాసు (ప్రొడ్యూసర్ సాక్షి-4) తనకు తెలుసునని శ్రీ పంజు అన్నారు అప్పుడు కాదు సహాయ దర్శకుడుగా ఉండేప్పుడు శ్రీ వాసు తనకు తెలుసునని శ్రీ పంజు అన్నారు

జడ్జి : విరాళంగానా లేక జీతానికా పూర్వకంగానా ?

సమా : విరాళంగానే నండి.

కాని 1963లో శ్రీ వాసు తనవద్దకువచ్చి తనకు డబ్బు అవసరంవచ్చింది. అందుకు సహాయం చేయవలసిందిగా తనను అడిగాడని శ్రీ పంజు చెప్పారు. అయితే తాను వాసుకు సహాయంచేసే నిమిత్తం లేకపోయి నందున ఆయన భాగస్వామిగా ఒక ఫిల్ము కంపెనీ స్థాపిద్దామని సూచించానని శ్రీ పంజు అన్నారు. తరువాత కొద్దిరోజులకే ముత్తు కుమారన్ పిక్చర్స్ అనే సంస్థను స్థాపించామని ఆయన అన్నారు. దీంట్లో శ్రీ వాసు, ఆయన భార్య శ్రీమతి సుశీల, శ్రీ ఆర్. కృష్ణన్, తాను భాగస్వాములమని శ్రీ పంజు తన సాక్ష్యంలో చెప్పారు.

అప్పుడు తాము తీయబోయే సినిమాకు బాగా డబ్బువాలంటే ఒక ఉన్నతశ్రేణి నటుణ్ణి రిసుకోవడం మంచిదని తమ ఫిల్ము కంపెనీ నిర్ణయించిందని ఆయన అన్నారు. శ్రీ వాసు ఎం. జి ఆర్ పేరు సూచించారని ఆ విషయాన్ని ఎం. జి. ఆర్ కు తెలియజేసినప్పుడు ఆయన అంగీకరించారని, "పెట్రాండ్ థాన్ పిళ్లయి" అనే చిత్రంతీయడం జరిగిందని శ్రీ పంజు అన్నారు.

ఎం. జి. ఆర్. కు తగిన కథ కొరకు తాను వెతుకుతున్నట్లు శ్రీ పంజు చెప్పారు. ఆ సందర్భంలో తాను ఏదో వ్యాపార నిమిత్తం బొంబాయి వెళ్ళడం తటస్థించిందని ఆయన అన్నారు. బొంబాయిలో "మస్తాన్" అనే ఫిల్ము మూడడం జరిగింది వెంటనే ఆ కథ ఎం. జి. ఆర్. కు తగినదని తాను భావించి "మస్తాన్ కథా రచయితతద్వారా దానిని తమిళంలోకి తీసుకోడానికి అనుమతి తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

కాల్పులు జరిగిన రోజు ఉదయం తాను ఎ.వి.ఎం. స్టుడియోలో ఉన్నట్టు శ్రీ పంజు చెప్పారు. ఆ రోజు ఉదయం 9-30 గంటలకు శ్రీ వాసు శ్రీ రాధ తన వద్దకు వచ్చి కోయంబత్తూర్‌లో కొందరు ఎం. జి. ఆర్. నటిస్తే ఒక తమిళ చిత్రం తీయాలని అనుకుంటున్నట్లు చెప్పారని ఆయన అన్నారు. వారు ప్రణాళికకు అప్పటికే వచ్చారని పొంగలే కాగానే చిత్రాన్ని ప్రారంభించి ఆరు మాసాలలో పూర్తిచేయాలని వారు అనుకుంటున్నారని కూడా వారు తనతో చెప్పినట్లు శ్రీ పంజు అన్నారు.

తాను తమిళనాడు కాంగ్రెసు కమిటీ డాక్యుమెంటరీ చిత్రం "నాడుం వీడుం"కు తక్కువ రేట్లకు స్టుడియో, దుస్తులు, ఫిల్ము అద్దెకు ఇచ్చిందని శ్రీ పంజు అన్నారు. ఆ డాక్యుమెంటరీని ఎన్నికల ముందు విడుదలచేశారా లేక తరువాతనా అనే విషయం తనకు తెలియదని శ్రీ పంజు అన్నారు.

ఎ. వి. ఎం. స్టుడియోలో తాను పని చేస్తున్నప్పటికి దాని యజమాని ఎవరో తనకు తెలియదని శ్రీ పంజు అన్నారు. అది శ్రీ మేయప్పచెట్టియార్‌కు చెందిందేమో కూడా తనకు తెలియదని అన్నారు.

ప్రశ్న : మీకు రావలసిన డబ్బును గురించే మీరు పట్టించుకుంటారన్న మాట ?

సమా : అవును.

శ్రీ వాసు తనకు 30 ఏళ్ళ నుంచి తెలుసునని ఆయన భార్యను మాత్రం 1952 నుంచే ఎరుగుదునని ఆయన అన్నారు.

తాను వాసు ఇంటికి తరచుగా వెడుతుంటానని, వాసు ఆయనభార్య కూడా తమ ఇంటికి తరచుగా వస్తూ ఉంటారని శ్రీ పంజు అన్నారు. పంజు కుటుంబంలోని మిగతా వారికి మాత్రం వాసు ఆయన భార్య కేవలం పరిచయస్తులేనని ఆయన అన్నారు.

ప్రశ్న : శ్రీ వడివేలు మీకు 6.15 గంటలకు బదులు 6.00 గంటలకే ఫోను చేసినట్లు చెప్పడం కరెక్టుగా ఉంటుందిమో ?

సమా : ఆయన 6.00 గంటలకు ఫోను చేశారు అప్పుడు నేను కాఫీ త్రాగుతున్నాను.

ప్రశ్న : మీరు కాఫీ త్రాగేటప్పుడు ఫోను రాగానే దానిని వెంటనే త్రాగి అను పత్రికి వెళ్ళారు. అంతేనా ?

ప్రశ్న : అవును.

ఎం. జి. ఆర్. పిక్చర్స్ కార్యాలయం ఎక్కడవున్నదో తనకు తెలియదని శ్రీ పంజు అన్నారు. లాయిడ్స్ రోడ్డులో వున్న ఎం.జి ఆర్. ఇల్లు తనకు తెలుసునని, తాను అక్కడికి వెళ్ళడంకూడ తటస్థించిందని ఆయన అన్నారు.

తాను వాసును ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్‌కు అనుకూలంగా సాక్ష్యమిచ్చేటట్టు ప్రోత్సహించలేదని ఆయన అన్నారు.

జనరల్ అసెంబ్లీలో ఎం. జి. ఆర్.ను ఒక్కసారి మాత్రమే చూడడానికి వెళ్ళానని శ్రీ పంజు అన్నారు. అక్కడ మరొక సినిమా నటుడు అశోకన్ ఉన్నాడని శ్రీ పంజు చెప్పారు. ఎం. జి. ఆర్‌తో తాను మాట్లాడలేదని కేవలం అయనవైపు చూసి చిరునవ్వు నవ్వానని శ్రీ పంజు అన్నారు

పుదుచ్చేరి శాసనసభ

కరైకాల్, ఆగస్టు 27 — సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన పుదుచ్చేరి శాసనసభ సమావేశమవుతుంది.

చిత్ర సమీక్ష :

"ఎరౌండ్ ది వరల్డ్"

శ్రీ వచ్చి నిర్మాత దర్శకుడుగా నిర్మింపబడిన ఈ టెక్నికలర్ చిత్రంలో కథకంటే మిన్నగా కమనీయమైన ప్రకృతి దృశ్యాలకు వాటికంటే అధికంగా శంకర్ జైకిషన్ మధుర సంగీతం ప్రేక్షకులను ఆకర్షిస్తాయి.

ఈ చిత్రంలో అన్నింటికంటే విశేషం ప్రపంచ పర్యటన చేయకుండానే ఈ చిత్రాన్ని చూడ్డం ద్వారా ప్రేమికులు ప్రపంచ పర్యటన చేయవచ్చు. వివిధ దేశాల రాజధాని నగరాలను, వాటిలో ని విశేషాలను, ముఖ్యంగా అమెరికాలోని డిస్నీ లాండ్ వగైరాలను ఈ చిత్రంలో చూడవచ్చు. రాజ్‌కపూర్, రాజశ్రీ ప్రభృతుల కాంబినేషన్‌తో ప్రస్తుతం విజయవాడ కేన్ మహాలీలో ప్రదర్శింపబడుతున్న ఈ చిత్రం ప్రతిరాడు చూడదగినది.

చెరకు కొనుగోలు పన్ను చెల్లదని సుప్రీం కోర్టులో రిట్

సెప్టెంబర్ నాల్గవ తేదీన విచారణ

విజయవాడ, ఆగస్టు 27— చెరకుపై కొనుగోలు పన్ను విధించుట రాజ్యాంగ రీత్యా సమ్మతం కాదని ఆంధ్రప్రదేశ్‌లోని షుగర్ ఫ్యాక్టరీల వారు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తుపై సెప్టెంబర్ నాల్గవ తేదీన విచారణ జరుగుతుంది.

రిట్ దాఖలు చేసినవారిలో కె. సి. పి. ఆంధ్ర షుగర్స్, జయపూర్ షుగర్ కంపెనీ, విజయపురం, చెల్లూరు షుగర్ ఫ్యాక్టరీల వారు కలరు.

ఈ రిట్ సెప్టెంబర్ నాల్గవ తేదీన జస్టిస్ హిదాయతుల్లా ముందు విచారణకు వస్తుంది.

వాదుల తరపున న్యాయవాది శ్రీ ఎ. వి. కోటేశ్వరరావు కొత్త పాయింట్స్ లేవదీస్తూ 22 వ తేదీన సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తు దాఖలు చేశారు

ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్‌టాక్స్ చట్టంకింద చెరకుపై కొనుగోలు పన్ను విధించుట సమంజసమైనది